నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శుక్రవారం | నవంబర్ 08, 2024 | www.navatelangana.com

సమస్యల పరిష్కారానికి కృషి

మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగొని రజిత



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 9, 14వ వార్డులను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. ఆ వార్డులలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మురుగు కాలువల వెంట ఉన్న చెత్తాచెదారాలను తొలగించి శుభ్రం చేయించారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను సరి చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట మునిసిపల్ సిబ్బంది ఉన్నారు.

కులంతార వివాహం చేసుకున్న జంటపై దాడి

- అబ్బాయి కండ్లలో కారం కొట్టి అమ్మాయిని కిడ్నాప్ చేసినవారిపై చర్యలు తీసుకోవాలి : పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-క్లాక్‌టవర్

.గత నెల 23వ తేదీన నల్గొండ అంబేద్కర్ భవన్‌లో కులంతర వివాహం చేసుకున్న హరిప్రసాద్, రాజేశ్వరిలపై దాడి చేసి, రాజేశ్వరిని కిడ్నాప్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హరిప్రసాద్, రాజేశ్వరిలు పెండ్లి చేసుకున్న రోజే డిప్యూటీ సూపరింటెండెంట్‌నుకలిసి రక్షణ కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో ఇరువురు తల్లి తండ్రులను పిలిచి కౌన్సిలింగ్ చేసి పంపించి వేశారని పేర్కొన్నారు. గురువారం నల్గొండ దావఖానలో వైద్యం కోసం వచ్చిన వారిని రెండు కార్లలో వచ్చి అబ్బాయి కండ్లలో కారం కొట్టారని, తిట్టి అమ్మాయిని కిడ్నాప్ చేశారని తెలిపారు. కిడ్నాప్ చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసులోవాలని కోరారు.

మోడీకి ప్రజలు బుద్ధి చెప్పాలి

- కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలి
- పట్టణ మహాసభలో జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ పాలనకు ప్రజలు రాజకీయంగా చేతన్య వంతులై బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్‌లో వేముల రామిరెడ్డినగర్, ఎండి మహమూద్ ప్రాంగణంలో పట్టణ 13వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజా సంపదను కార్పొరేట్ వారికి అప్పజెపుతూ మత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బీజేపీ, ఆదాని, అంబానీ, సర్కారు నడుస్తుందన్నారు. రూ.లక్షల కోట్లు ప్రజలపై అప్పులుగా ఉంచారని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రపంచ ప్రజలందరూ కమ్యూనిస్టు పాలనకు మద్దతు తెలుపుతున్నారని అందులో భాగంగా ఇటీవల కొన్ని దేశంలో జరిగిన ఎన్నికల్లో రుజువు అయిందన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను అణిచివేసే దమ్ము, ధైర్యం కేవలం కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను విస్మరిస్తుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్న హామీలను అమలు చేయడం లేదని , ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు అవుతున్న సంక్షేమ పథకాలలో లోపాలను అరికట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. మూసీ ప్రక్షాళన పేరిట పేదల ఇండ్లను తొలగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ తప్పులను తప్పిపుచ్చుకునేందుకు రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యకర్తలగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కార కోసం ఉద్యమాలు చేయాలని కోరారు. గ్రామ వార్డు స్థాయిలో పార్టీ బలోపేతంకు పాటుపడాలన్నారు. లోపాలను అధిగమించి పార్టీ నిర్మాణాన్ని ప్రతిష్ట చేయాలన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలన్నారు. సీనియర్ నాయకులు భవాండ్ల పాండు, అరుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయూబ్, ఎండి అంజాద్ తిరుపతి రామ్మూర్తి, రేమిడల పరుశురాములు, వరలక్ష్మి, సీతారాములు, సీనియర్ నాయకులు గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన పత్తి రైతులు

- సీసీఐ అధికారిని సస్పెండ్ చేయాలి
- రెండు గంటలైనా రాని సీసీఐ అధికారులు



చింతపల్లి

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలో మొత్తం నాలుగు పత్తి మిల్లులు ఉండగా అందులో పద్మావతి కాటన్ మిల్, శ్రీ సాయి కాటన్ మిల్ వెంకటరమణ కాటన్ మిల్, సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్నప్పటికీ సీసీఐ అధికారి ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో అన్నదాతలు రోడ్డుపై బైటాయించారు. సీసీఐ అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి, ప్రభుత్వం చొరవ తీసుకొని ఎలాంటి అవకతవకలు జరగకుండా ఒక పర్యవేక్షణ అధికారిని నియమించాలని రైతులు కోరారు. సీసీఐ మార్కెట్లో రాజకీయ జోక్యం ఏంటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షంతో తడిసి ముద్దయిన పత్తిని ఎవరు కొంటారని సగం లోడ్ ఖాళీ చేసిన తర్వాత ఇంటికి వెళ్లిపోయి ఆరబెట్టుకోవాలని సీసీఐ అధికారులు చెప్పడంతో ఎంతో బాధ అవుతుందని తెలిపారు. పద్మావతి కాటన్ మిల్లో, శ్రీ సాయి కాటన్ మిల్ లో దళారుల వ్యవస్థ కొనసాగుతుందని, పైసలిస్తే ఎలాంటి పత్తినైనా కొనుగోలు చేస్తున్నారని, కమీషన్ లేనిదే పత్తి దిగుమతి కావటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ హైదరాబాద్ రహదారిపై రైతులు రోడ్డు దిబ్బంధం చేయడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. రోడ్డుపై ఇంత ధర్నా జరుగుతున్నప్పటికీ మార్కెట్ సెక్రెటరీ మాత్రం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు గంటలు బైటాయించిన తర్వాత సమాచారం తెలుసుకున్న పోలీసులు, తహసీల్దార్ ధర్నా చేసిన స్థలం దగ్గరికి చేరుకొని రైతులకు నచ్చజెప్పడంతో ధర్నా విరమించారు.

పత్తి కొనుగోలు చేపట్టాలని రైతుల ఆందోళన

నవతెలంగాణ-మర్రిగూడ

పత్తి కొనుగోలు చేపట్టాలని గురువారం మండలంలోని సరంపేట గ్రామం వద్ద ఉన్న హరిహర కాటన్ మిల్లు వద్ద రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైటాయించి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తేమ శాతం ఎక్కువగా ఉన్నదని మూడు రోజులుగా సీసీఐ అధికారులు, మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై పత్తిని కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రస్తుత వాతావరణ ప్రభావంతో పత్తిలో తేమశాతం ఎక్కువగా వస్తున్నదని, దానికి తోడు తెచ్చిన పత్తిని మూడు రోజుల వరకు కొనుగోలు చేపట్టకపోవడంతో బండిలో లోడ్ అయిన పత్తి తేమశాతం పెరగడమే తప్ప తగ్గే అవకాశం లేదని అన్నారు. ఒకవేళ ఎనిమిది, తొమ్మిది మ్యాచర్ వచ్చిన కూడా 12,13 వచ్చిందని ధరను తగ్గిస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తేమను పరిగణనలోకి తీసుకోకుండా పత్తి కొనుగోలు జరపాలని డిమాండ్ చేశారు. రైతులు రోడ్డుపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టడంతో గంటల తరబడి వాహనాలు నిలిచిపోయి, రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఎస్సై రంగారెడ్డి సంఘటనా స్థలానికి వచ్చి చేసి సీసీఐ అధికారులు, మిల్లు యాజమాన్యంతో మాట్లాడి సమస్యను చక్కదిద్దడంతో రైతులు ఆందోళన విరమించారు.



మర్రిగూడ

నాణ్యతా ప్రమాణాలు పాటించి మద్దతు ధర, బోనస్ పొందాలి

- వైష్ణవి రైస్ మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలు పాటించి, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గారిపల్లి గ్రామపంచాయతీ సమీపంలోని వైష్ణవి రైస్ మిల్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఆమె తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 82 సన్న రకం, 258 దొడ్డు రకం కేంద్ర ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఈ సీజన్లో ఏడు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. 2 లక్షలా 80 వేల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కాగా, 4, లక్షలా 70 వేల మెట్టు టన్నుల దొడ్డు రకం ధాన్యం రానుందని ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి నేటి వరకు సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. అందుకు గాను 7 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలింపాటి, నల్గొండ జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ జావీద్, వ్యవసాయ శాఖ ఏడిఏ దేవ్ సింగ్, ఏవో సైదా నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, వైష్ణవి రైస్ మిల్ చైర్మెన్ కర్నాటి లక్ష్మీనారాయణ, మిర్యాల మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి (బాబి) ఆర్ఐ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం రోజున పిఏ పల్లి మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అతివృష్టి వచ్చినా అనావృష్టి వచ్చినా నష్టపోయేది రైతులే అని అన్నారు. వర్షాలకు వేలాది ఎకరాల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. కల్లాల్లో రైతులు పండించిన పంటను సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేయని కారణంగా, రైతన్న తీవ్రమైన ఇబ్బందుల్ని ఎదుర్కొంటుందని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం మూలంగా మిల్లర్ల దోపిడీ పెరిగిందన్నారు. శ్రీశైలం సొరంగ మార్గం పనులు పూర్తి చేయడానికి తగిన నిధులు కేటాయించాలని డిండి ఎత్తిపోతల లిఫ్టు పథకం డీపీఆర్ ను, ఆమోదించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణకు నిధులు కేటాయించి మూసీలో ఉన్న సిల్ట్ తోపాటు కుడి ఎడమ కాలువల రిపేర్లు చేసి షట్టర్లు బిగించాలన్నారు. శ్రీశైలం సొరంగ మార్గం పనులు సత్వర పూర్తికి సుమారు రూ. 2200 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండల కార్యదర్శి పెరిక విజయ్ కుమార్, నాయకులు కావలి కృష్ణయ్య, దేవయ్య సత్యనారాయణచారి, రామకృష్ణ, చందునాయక్ ,సత్యనారాయణపాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ జరుపుకోండి

- కానీ పిటిషనర్ అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించండి- హై కోర్టు
- పెన్నా సిమెంట్ ప్రజాభిప్రాయ సేకరణ పై హైకోర్టులో ముగిసిన వాదనలు
- తీర్పు వెలువరించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామరచర్ల మండలం గణేష్ పాడు వద్ద ఉన్న పెన్నా సిమెంట్ కర్మాగారం రెండవసారి నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలంటూ సామాజిక కార్యకర్త నక్క శ్రీనివాస్ వేసిన పిటిషన్ పై హైకోర్టు తీర్పు వెలువరించింది. నోటిఫికేషన్‌లో ప్రకటించిన విధంగా 12వతేదీన యథావిధిగా ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని, అదేవిధంగా అభ్యంతరాలు వ్యక్తం చేసిన పిటిషనర్ నక్క శ్రీనివాస్‌కు ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో అతను తెలిపిన అభ్యంతరాలను నివృత్తి చేసేలా అవకాశం కల్పించాలని, అతని అభ్యంతరాలను పూర్తిగా రికార్డు చేసి, కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాలని, పిటిషనర్ అభ్యంతరాలు చట్ట ప్రకారం పూర్తిగా పరిష్కరించబడతాయని ఆపైన అనుమతుల వ్యవహారం కొనసాగుతుందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే, జస్టిస్ జె. శ్రీనివాస్ రావు తీర్పు వెలువడించారు. పిటిషనర్ తరుపు న్యాయవాది కరుణాకర్ రెడ్డి, ప్రణవ్ మునిగల వాదనలు వినిపించారు. పెన్నా సిమెంట్ దాని అనుబంధ చాణిక్య సిమెంట్స్ లైవ్ స్టోన్ మైన్ యొక్క సామర్థ్యాన్ని సంవత్సరానికి1.5 మెట్రిక్ టన్నుల నుండి 1.8 మెట్రిక్ టన్నులకు పెంచుకునేందుకు ఈనెల 12న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేశారు. దానిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యం పాడు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త నక్క శ్రీనివాస్ గతంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు వైద్య విద్య మినరల్ వాటర్ ప్లాంట్ సౌకర్యాలు కల్పిస్తామంటూ లిఖిత పూర్వక హామీ ఇచ్చిన పెన్నా యాజమాన్యం వాటిని అమలు చేయకుండానే మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారని, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే అంతవరకు ప్రజాభిప్రాయ సేకరణ నిలుపుదల చేయాలంటూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన హైకోర్టు తన తీర్పుని వెల్లడించింది. ఈ సందర్భంగా నక్క శ్రీనివాస్ మాట్లాడుతూ కర్మాగార యాజమాన్యం ఇప్పటికే నిర్దేశించిన భూమితో పాటు సమీపంలో ఉన్న ఆటవీ భూమిని కూడా ధ్వంసం చేసి యథేచ్ఛగా మైనింగ్ కు పాల్పడుతున్నదన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ రోజు అందరి సమక్షంలో తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తానని తెలిపారు.



నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలి

- అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్

నవతెలంగాణ-మునుగోడు

నాణ్యమైన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని కొంపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలోని మౌలిక వసతులను, రికార్డు నిర్వహణను పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యం రికార్డులో తప్పనిసరి నమోదు చేయాలన్నారు. మిల్లులో దిగుమతి అయిన ధాన్యం ట్రక్ షీట్స్ ను వెంటనే తెచ్చుకొని బిల్స్ చేసి రైతులకు ఎంఎస్పి ధర చెల్లించాలని ఆదేశించారు. అదేవిధంగా అదే గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. అనంతరం శ్రీ బాలాజీ కాటన్ జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులు తీసుకొచ్చిన పత్తి లోడులను పత్తిని సీరియల్ ప్రకారం కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఒకటి రెండు తేమ శాతం తక్కువగా ఉన్న సీసీఐ వారు పత్తిని కొనుగోలు చేయడం లేదని రైతులు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వర్షాల ప్రభావం వల్ల పత్తి లో తేమ శాతం ఉందని ఎలాగైనా పత్తిని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పత్తి తేమశాతం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంటుందని నిబంధనలను అనుసరించి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తేమశాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని సీసీఐ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో విజయభాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య , ఐకెపి సిబ్బంది తదితరులు ఉన్నారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ రాస్తారోకో



నవతెలంగాణ-దేవరకొండ

బొలేరో వాహనం బైక్‌ను ఢీ కొట్టడంతో తండ్రి మృతి చెందగా, కుమారునికి గాయాలయ్యాయి. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కుటుంసభ్యులు రాస్తారోకో చేశారు. ఈ ఘటన పట్టణంలో గురువారం జరిగింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం అందుగుల గ్రామానికి చెందిన ఆవంచ శంకరాచారి(40) నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో బంగారు నగలు తయారు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయ్యప్ప మాల ధరించేందుకు కల్వకుర్తి నుండి దేవరకొండకు బుధవారం ఉదయం శంకరాచారి ఆయన కుమారుడు జగదీష్ బైకుపై వస్తుండగా పట్టణంలో కల్వకుర్తి రోడ్డు అయ్యప్ప దేవాలయం ముందు బొలేరో వాహనం ఢీ కొట్టింది. దీంతో తండ్రీ,కొడుకులకు గాయాలయ్యాయి. శంకరాచారికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం రాత్రి మృతి చెందాడు. గురువారం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని బంధువులు న్యాయం చేయాలంటూ పట్టణంలోని ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. గంటసేపు రాస్తారోకో నిర్వహించడంతో పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రమాదం చేసిన డ్రైవర్ ను అరెస్టు చేశామని సీఐ నర్సింలు నచ్చజెప్పినప్పటికీ మృతుని బంధువులు శాంతించలేదు. శంకరాచారి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ మహిళలు సైతం రోడ్ ఎక్కారు. రాస్తారోకో చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడి ఆగిపోయిన వాహనాల డ్రైవర్ల నుండి ఫిర్యాదులు తీసుకొని రాస్తారోకో చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తామని సీఐ నర్సింలు హెచ్చరించారు. డ్రైవర్ ను అరెస్టు, అతనిపై కేసు నమోదు చేస్తామని వాహనం యాజమానితో మాట్లాడుకోవాలని సీఐ సూచించడంతో రాస్తారోకో విరమించారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య అలివేలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఐదు సిమెంట్ బెంచీలు బహూకరణ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ వాసి కడారు లక్ష్మారెడ్డి సతీమణి కడారు సునంద జ్ఞాపకార్థం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో గురువారం ఐదుగురు కామర్స్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3వేలు, ఐదు సిమెంట్ బెంచీలు బహూకరించారు.ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్‌ను తన కార్యాలయంలో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగం అధ్యాపకులు ఆచార్య ఆకుల రవి, అడ్డా కౌత శ్రీదేవి, ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి , కడారు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

యువత చదువుతూ ఉద్యోగాల కోసం పోటీపడుతూ వృథాగా ఉండకుండా ఏదో ఒక స్వయం ఉపాధి పనిని ఎంచుకోవాలని మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక పాలకేంద్రం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఇరానీ చాయ్ టీ కొట్టు దుకాణాన్ని వారు ప్రారంభించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఉద్యోగాల కసం పోటీపడుతూ ఏదో ఒక స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా వారి కుటుంబానికి ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వీరి వెంట మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన రెడ్డి, జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వసుకుల కాశయ్య, కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేరుకొండ రాము, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మంగ్య నాయక్, వార్డ్ నెంబర్ కొడిదాల వెంకటయ్య, శ్రీను, చుండూరు వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.



మురళీధర్ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన ప్రముఖ వ్యాపారి కోటగిరి మురళీధర్ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేర్వేరుగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-దేవరకొండ

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం నేరేడుగోమ్ము మండలం వైజాగ్ కాలనీ సమీపం నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ లో జిల్లా మత్స్యశాఖ అధికారులతో కలిసి 13లక్షల రవ్వబొచ్చ, ప్రింగళ చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా సీఎం రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మధ్య శాఖ జిల్లా అధికారి ఎం. చరిత, మారయ్య, సీఐ సురేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, కృష్ణయ్య, బాలు నాయక్, బిక్కు నాయక్, యుగంధర్ రెడ్డి, పాప నాయక్, కొండల్ రెడ్డి, డాక్టర్ వేణుధర్ రెడ్డి, కిన్నెర హరికృష్ణ, ధోండేటి మల్లా రెడ్డి, లక్ష్మి, శ్రీనివాస్, హన్మ నాయక్,జైపాల్ నాయక్, హెమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ నిర్వహణలో బోధనేతర సిబ్బంది పాత్ర కీలకం

- ఉప కులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

విశ్వవిద్యాలయ నిర్వహణలో బోధనేతర సిబ్బంది పాత్ర కీలకం అని ఉప కులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్. పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఐక్యుఏసి ఆధ్వర్యంలో బోధనేతర సిబ్బందికి ఎడ్యుకేషనల్ అడ్మినిస్ట్రేషన్ పై గురువారం ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ యాజమాన్యంలో బోధనేతర సిబ్బంది పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయం హైదరాబాదు ఆచార్యులు సలీం ఫాతిమా, డిప్యూటీ రిజిస్టర్ రషీద్ షేక్, మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ ఆఫ్ అబ్దుల్ వృత్తిపరమైన మెళకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, కోఆర్డినేటర్ డా వై .ప్రశాంతి, ప్రిన్సిపాల్ కే అరుణప్రియ, సుధారాణి ప్రేమ్సాగర్, మారం వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.



ప్రతి కళాశాలలో విద్యార్థులకు క్రీడ సదుపాయాలు కల్పించి వారిని ప్రోత్సహించాలి

ప్రతి కళాశాలలో విద్యార్థులకు క్రీడ సదుపాయాలు కల్పించి వారిని ప్రోత్సహించాలి.. అని ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి అధ్యక్షతన యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో 34 క్రీడాంశాలకు అదనంగా మహిళలకు జిమ్నాస్టిక్స్ , సాఫ్ట్ బాల్‌ను చేర్చారు. విశ్వవిద్యాలయ పరిధిలో అంతర కళాశాలల టోర్నమెంట్ నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా ఉప కులపతి మాట్లాడుతూ... ఎంజీయూ పరిధిలోని ప్రతి కళాశాల క్రీడా సదుపాయాలు కల్పించి విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డా హరీష్ కుమార్ 12 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టి చర్చించారు. అంతర కళాశాలల పోటీలు, కోకో , వాలీబాల్ కోచింగ్ క్యాంపు, రెండు కొత్త క్రీడా అంశాల ఆమోదం వంటి అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో, ఓఎస్డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి, పిడి లు, డా మురళి, డా శ్రీనివాసరెడ్డి, ఫ్రాన్సిస్ రవీందర్రావు రవి నాయక్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ ప్రతి ఒక్కరీబాధ్యత



నవతెలంగాణ-సూర్యాపేట

నీటి సంరక్షణ బాధ్యతని చేపట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సృజన హైస్కూల్‌లో నిర్వహించిన నీటి సంరక్షణ ప్రాముఖ్యత మన బాధ్యత అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం వివిధ పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, తల్లాడ రామచంద్రయ్య, నిర్వాహకులు మిర్యాల ఉమ, కరస్పాండెంట్ మిర్యాల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మిర్యాల రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-చివ్వెంల

అఖిల్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. గురువారం విద్యార్థిని ఆయన అభినందించి మాట్లాడారు. నల్గొండ అవుట్ డోర్ స్టేడియంలో ఈ నెల 5న జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 19 బాలుర హ్యాండ్ బాల్ పోటీలలో అఖిల్ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ తుక్కుగూడ, మహేశ్వరం, రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరంలోని తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటినుంచి 10 తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం దక్కించుకున్నాడని పేర్కొన్నారు. అఖిల్‌ను పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ జి విద్యాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



- పెట్రోల్ బంకుల్లో పెచ్చుమీరుతున్న అక్రమాలు
- నష్టపోతున్న వాహనదారులు
- తూతూ మంత్రంగా అధికారుల తనిఖీలు

జిల్లాలో ఇంధన కల్తీ రోజు రోజుకూ పెరిగిపోతోంది. యథేచ్ఛగా ఇంధనాన్ని కల్తీ చేస్తున్నారు. పెట్రోల్ బంకుల్లో అక్రమాలు పెచ్చుమీరిపోవడంతో వాహనదారులు నష్టపోతున్నారు. అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి మమా అనిపిస్తున్నారు.

యథేచ్ఛగా ఇంధన కల్తీ

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో దాదాపుగా వందకు పైగా పెట్రోల్, డీజిల్ బంక్లు ఉన్నాయి. మెజార్టీ బంకుల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా డీజిల్‌లో కిరోసిన్ కలపడం వల్ల వాహనాల ఇందన సామర్థ్యం తగ్గుతోంది. కల్తీవల్ల వాహనాల నుంచి కలుషిత వాయువులు వెలువడుతున్నాయి. దీని వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతింటోంది. వీటిలో కొన్ని బంకులు మినహా మిగిలిన వాటిని డీలర్ నడుపుతున్నట్టు విమర్శలు నెలకొన్నాయి. బంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయించుకుంటున్న సమయంలో కొంత తరుగు వస్తున్నట్టుగా వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. దాదాపుగా 15మి.లీ 20 మి.లీ వరకు తక్కువ వస్తుందని వినియోగదారులు విమర్శిస్తున్నారు. మరికొన్ని బంకుల్లో ఇందనం పోసే యంత్రానికి స్టాంపింగ్ చేయకుండానే వాడుతున్నట్టు తెలిసింది. ఇంకా కొన్నింట్లో పెట్రోల్ పోసిన తర్వాత చూస్తే వట్టి నీళ్ల మాత్రమే దర్శనమిచ్చిన సంఘటనలు జిల్లా కేంద్రంలో కోకొల్లలుగా జరిగిన విషయం తెల్సిందే. ఈ క్రమంలో రెడ్ హ్యాండెడ్ గా బంకు ల వద్ద జరుగుతున్న మోసాలను గుర్తించిన వాహనదారులు బంకు ల ఎదుట ఆందోళనలు ధర్నాలు కూడా చేసి నిరసనలు వ్యక్తం చేశారు. గతంలో కల్తీ డీజిల్ అమ్మకాలు కూడా జిల్లా కేంద్రంగా జరిగాయి. వీటన్నింటి పై తూనికలు, కొలతలశాఖ, సివిల్ సప్లై శాఖ, ఆయిల్ కంపెనీలు, పోలీస్ డిపార్ట్‌మెంట్ శాఖలు సంయుక్తంగా జిల్లాలో తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. అధికారులు నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు నెలకొన్నాయి. బంకులపై ఆరోపణలు వచ్చిన సమయంలో అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున్నారు. కల్తీ ఇందనం వల్ల ద్విచక్రవాహనాలు కొనుగోలు చేసిన మూడు సంవత్సరాలకే ఇంజన్ల సామర్థ్యం దెబ్బతింటోంది. ఇందనంలో నాణ్యత లేకపోవడంతో వినియోగదారుల జేబులు గుల్లా కావడంతో పాటు వాహనాలు కూడా త్వరగా చెడిపోతున్నాయి. దీంతో సైలెన్సర్ల వెంట కాలుష్యం వెదజల్లుతూ పర్యావరణం దెబ్బతింటోంది. సంబంధిత అధికారులు



ఎప్పటికప్పుడు తనిఖీ చేసి దీనిని నివారించాలని సుప్రీంకోర్టు సూచిస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం నిర్లక్ష్యాన్ని వీడడం లేదు. ప్రధానంగా బంక్ రికార్డులో చూపినట్లుగా నిల్వలు ఉన్నాయా లేవా... నిర్వహణ తీరు ఎలా ఉన్నది... వినియోగ దారులకు వసతులు కల్పిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించాల్సిన బాధ్యత పౌరసరఫరాశాఖ పై ఉన్నది. వినియోగదారుల వాహనంలో సరిగ్గా ఇందనం నింపుతున్నారా లేదా, పెట్రోల్, డీజిల్ నింపే క్రమంలో బంక్ నిర్వాహకులు ఏమైనా అక్రమాలకు పాల్పడుతున్నారా, ఇందనం పోసే యంత్రానికి స్టాంపింగ్ చేయించుకున్నారా లేదా అనే విషయాలు చూడాల్సిన బాధ్యత తూనికలు, కొలతల శాఖపై ఉన్నది.

మౌలిక వసతులు ఏవి

నిబంధనల ప్రకారం పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలి. తాగునీరు, మరుగుదొడ్డి లాంటివి అందుబాటులో ఉంచాలి. వాహనాల టైర్లలో గాలి తక్కువగా ఉంటే ఉచితంగానే నింపాల్సిన బాధ్యత బంకు నిర్వాహకులదే.అదేవిధంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకునేందుకు చర్యలు లాంటివి జిల్లా వ్యాప్తంగా దాదాపు 75 శాతం బంకుల్లో ఇవేవి కనిపించవు. ఒకవేళ ఉన్నప్పటికీ అవేవి పని చేయవు. ఎవరైనా ప్రశ్నించిన అధికారులు పట్టించుకోరనే విశ్వాసంతో బంకు యాజమాన్యాలు సైతం ఈ దిశగా వసతుల కల్పనకు ముందుకు రావడం లేదు. మరో పక్క సాంకేతిక సహాయంతో రీడింగ్‌లో మాయాజాలం చేస్తూ వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నారనే విమర్శలు జిల్లా కేంద్రంలో నెలకొన్నాయి. వినియోగదారుల చట్టం ప్రకారం ఎవరైనా ఇందన నాణ్యతను కోరితే వారికి హైడ్రోమీటర్, థర్మామీటర్లను అందుబాటులో ఉంచాలి.కానీ ఈ వసతులు మచ్చుకైనా కనిపించవు. ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు

- ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం సమంజసం కాదు
- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా వామపక్షాలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతబీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్ల కాలంలో చేసిన అప్రజాస్వామిక విధానాలకు విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే గడీల పాలన ఉండదని ప్రజా పాలన ఉంటుందని చెప్పిన రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న నేటికీ ప్రజానీకానికి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. హైదరాబాదులో హైడ్రా పేరుతో హడావుడి చేస్తూ ఆ పేరుతో అవినీతి అక్రమాలకు తెరలే పేరని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. హైడ్రాలో ఇల్లు కోల్పోతున్న పేదలకు నష్టపరిహారంతో పాటు పునర్వాసం కల్పించిన తర్వాతనే పేదల ఇళ్లను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం సమంజసం కాదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ప్రభుత్వమే కొనుగోలు ఇండ్లు నిర్మించాలని కోరారు. రాష్ట్రంలోఅధికారంలోకి రావాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు గోటికాడి నక్కలాగా చూస్తున్నాయని విమర్శించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని 10 వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా విశాల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర మహాసభలు పూర్తిచేసి మహాసభల అనంతరం ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడుతామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా వామపక్షాలు ఎదగడం ఖాయమన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిత్య అవసర వస్తువుల ధరలను పెంచడంతో పేద,మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక ధరలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్,వేల్పుల వెంకన్న, జిల్లపల్లి నరసింహారావు, దండ వెంకటరెడ్డి, పులుసు సత్యం,చిన్నపంగా నరసయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు,పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- ఆర్డీఓ వేణుమాధవ్



నవతెలంగాణ-తుంగతుర్తి

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, సీరియల్ బుక్కు పరిశీలించి మాట్లాడారు. ఈ మేరకు ఏఈఓ లతో ఎఫ్ఏక్యూ సర్టిఫై చేయించి వెంటనే కొనుగోలు ప్రారంభించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. తాగునీరు టెంట్ తేమయంత్రాలు గన్ని బ్యాగ్స్ టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాంబాబు సిసి యాదగిరి రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీలో 13 వార్డ్ అంబేద్కర్ నగర్‌కు చెందిన బోడ యాదగిరి అనారోగ్యంతో గురువారం ఉదయం మరణించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుంకెపల్లి రఘునందన్‌రెడ్డి ఆదేశానుసారం ఎస్సీసెల్ మండల అధ్యక్షులు కందుకూరి బాబు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.. ఈ కార్యక్రమంలో,నరేష్ ,శ్రవణ్ పవన్ నరేష్తదితరులు పాల్గొన్నారు.

మూసీ పునర్జీవన పాదయాత్ర విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-అర్వపల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పునర్జీవన కోసం చేసే పాదయాత్రను విజయవంతం చే యాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కోరారు. మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోరపిడత అవిలయ్య, పీఏసీఎస్ చైర్మెన్ కుంట సురేందర్ రెడ్డి, భైరబోయిన మహారాజు, దాసరి సోమయ్య , వెంకన్న పాల్గొన్నారు

పౌరులందరూ శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

బాల బాలికలంతా పాఠశాల స్థాయి నుండి శాస్త్రీయ దృక్పథంను అలవర్చుకోవాలని, సైన్స్ విషయాల పట్ల అవగాహన పెంచుకోవడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు చాలా దోహదం చేస్తాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటిపాముల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు తండు ప్రభాకర్ అన్నారు. జన విజ్ఞాన వేదికఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ గురువారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ కోఆర్డినేటర్ గా నలమాస బాలకిషన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేడబోయిన లింగయ్య, పెరుమల్ల రాజీవ్,ఆర్.స్వప్న, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీఆర్‌డీఏ డీపీఎం రత్తయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేసి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాంబాబు సిసి యాదగిరి శైలజ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మోతే

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పలు పాఠశాలల్లో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆ సంఘం నాయకుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు సకాలంలో పిఆర్సి నివేదిక తెచ్చి సరేనా పిట్మెంటు ఇస్తూ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి పి నరసయ్య గోవర్ధన్ రెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గుండ్లపల్లిలో కొండచిలువ హల్‌చల్

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో కొండచిలువ రోడ్డు మీదకు వచ్చి భయభ్రాంతులకు గురి చేసిన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం పొలాలకు వెళ్లే సమయంలో ఇండ్ల మధ్య కొండచిలువ బుసలు కొడుతూ కనిపించిందని, ఇండ్లల్లోకి వెళ్లే ప్రయత్నం చేయుచుండగా భయంతో చంపినట్లు తెలిపారు. కృష్ణపట్టే ప్రాంతం కావడంతో తరచూ కొండచిలువలు అడవిలో కనిపిస్తుంటాయి. గ్రామంలోకి రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

జాతీయ రహదారిపై వరస ప్రమాదాలు

- ప్రతి రోజూ కారు యాక్సిడెండ్లు
- జాతీయ రహదారిపైకి వెళ్లాలంటే జంకుతున్న ద్విచక్ర వాహనదారులు, పాదచారులు
- అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, నిర్లక్ష్యమే కారణమంటున్న అధికారులు



నవతెలంగాణ-మునగాల

మండలంలోని 65వ జాతీయ రహదారిపై గత మూడు రోజులుగా వరుస ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. ఇటీవలి కాలంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రమాదాలు మరింత అధికమయ్యాయి. ఈ నెల 4న ఆకుపాముల సమీపంలో ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కారు ప్రమాదానికి గురైంది. మరునాడు 5న మాధవరం సమీపంలో విజయవాడ వైపు అతివేగంగా వెళ్తున్న కారు టీవీఎస్‌పై పొలం వద్దకు వెళుతున్న తల్లి కొడుకులను ఢీ కొట్టింది. అనంతరం రోడ్డు వెంట నడుచు కుంటూ వెళ్ళుతున్న ముగ్గురు రైతులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒక మహిళ దుర్మరణం చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. 6న సాయంత్రం ముకుందాపురం సమీపంలో హైదరాబాద్ వైపు వెళ్ళుతున్న కారు పెట్రోల్ బంక్ వద్ద అదుపు తప్పి పొలంలోకి దూసుకు పోయింది. కారులో ప్రయాణి స్తున్న ఐదుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. నెల రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన గుంజా ఎల్లయ్య తన పొలంలో యూరియా చల్లి వస్తుండగా బరాత్ గూడెం వద్ద డీసీఎం ఢీ కొని అక్కడికక్కడే మృతిచెందారు. ఇంకా అదే నెలలో విజయవాడకు చెందిన రాజారావు రాంబాబు మాధవరం సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందారు. భార్య కుమారుడు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డుపై జరిగే ప్రమాదాలకు ప్రజలు జంకుతు న్నారు. ముఖ్యంగా రహదారిపై నడుచుకుంటూ లేక ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటేనే పలుమార్లు ఆలోచిస్తున్నారు. ఎన్ని జాగ్రత్తలు పాటించినా ప్రజలకు ప్రాణ ముప్పు తప్పటం లేదు. మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో 22కిలో మీటర్ల పొడవు జాతీయ రహదారి వుంది. ప్రమాదాల నివారణ కోసం స్థానిక పోలీసులు వాహనదారులకు పలుమార్లు అవగాహన కల్పిస్తున్నా వాటిని విస్మరిస్తున్నారు. హైవేలపై అతి వేగమే ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ తెలుపుతున్నారు. మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన కూడా ప్రమాదాలు అధికం అయ్యే అవకాశం వుందన్నారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సేఫ్టీ బెల్టు తప్పకుండా వినియోగించాలన్నారు. రాంగ్ రూట్‌లో ప్రయాణం చేయరాదని హెల్మెట్‌లు తప్పక ధరించాలని సూచించారు.

ధాన్యానికి మద్దతు ధర అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు



నవతెలంగాణ-గరిడేపల్లి

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి వెంటనే మద్దతు ధర అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో మండల కమిటీ సమావేశం నందిపాటి మట్టయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధాన్యం డబ్బులను వెంటనే రైతు ఖాతాల్లోకి జమ చేయాలని కోరారు. సన్న వడ్లు పండించిన వారికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతాంగం సన్నవడ్లు ఎక్కువగా సాగు చేశారన్నారు. వారికి బోనస్ వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా కిందఎకరానికి రూ.15వేలు ఇస్తామనిచెప్పి ప్రభుత్వం మాట తప్పిందని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు. రైతులను మోసం చేస్తూ దళారులు గ్రామాల్లో డిజిటల్ కాంటాలు పెట్టి తూకాలలో మోసం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి పరిస్థితి వస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే మద్దతు ధర కల్పించాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో గరిడేపల్లి నేరేడుచర్ల మండల పార్టీ కార్యదర్శిలు ఎస్ కే యాకూబ్, నగేష, తుమ్మల సైదయ్య, దోసపాటి భిక్షం, యానాల సోమయ్య, బోయిళ్ల అర్జున్, బొల్లిపల్లి శ్రీనివాస్, పటాన్ మై బెల్లి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

తన భర్తను అన్యాయంగా చంపేశారు

- రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు చేసిన మృతుడి భార్య అనిత
- సంఘటన జరిగి 20 రోజులైనా చర్యలేవి?
- గ్రామంలో దర్జాగా.. తిరుగుతున్న పెద్దమనుషులు



నవతెలంగాణ-తుంగతుర్తి

తన భర్త ఆత్మహత్యకు కారకులైన వారిని అరెస్టు చేయడం లేదని, వారు దర్జాగా గ్రామంలో తిరుగుతూ మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారితో తమకు ప్రాణహాని ఉన్నందున వారిపై చర్యలు తీసుకోవాలంటూ గురువారం మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన తాడూరి అనిత తో పాటు ఆమె బంధువులు హైదరాబాదులోని రాష్ట్ర మానవ హక్కుల సంఘం లో చైర్మన్ కు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తన భర్త మరణించి 20 రోజులు పైగా అయినప్పటికీ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా స్థానిక పోలీసులు పట్టించుకోవడంతో జిల్లా అధికారులను కలిసి వేడుకున్న ఫలితం లేదని, తమ కుటుంబానికి మానవ హక్కుల సంఘంలో నైనా న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో హైదరాబాదులో ఫిర్యాదు చేసినట్టు తెలిపింది. తన భర్త పై గ్రామానికి చెందిన కొంతమంది పెద్ద మనుషులు కుమ్మక్కై అక్రమంగా కేసులు బనాయించడంతో అవమాన భారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని, తన జేబులో తన చావుకు గ్రామానికి చెందిన పెద్దమనుషులు కారణమంటూ సూసైడ్ ఉత్తరాన్ని రాసి జేబులో పెట్టుకొని అక్టోబర్ 16వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపింది. కేసు నమోదు చేయడంతో అవమానానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపింది. ఈ విషయంపై తుంగతుర్తి పోలీసులు మృతుడి జేబు నుండి సూసైడ్ ఉత్తరాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారన్నారు..సంఘటన జరిగి 20 రోజులు కావస్తున్న ఆత్మహత్యకు కారకులైన పెద్దమనుషులను అరెస్టు చేసి రిమాండ్కు పంపడంలో పోలీసులు చర్యలు తీసుకోలేదని ఆరోపించింది. తన భర్త ఆత్మహత్యకు కారకులైన వారి పేరును సూసైడ్ నోట్లో రాసిన వారిపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు మెతక వైఖరి అలంబిస్తున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. గ్రామానికి చెందిన తాడూరి కృష్ణ అదే గ్రామంలోని ఒక మహిళతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, గత రెండు నెలల క్రితం ఆ మహిళ ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసు నమోదు చేశారని ,అంతేకాక ఇటీవల గ్రామంలో ఒక ఇంటిని తగలబెట్టడానికి ప్రయత్నించడానికి కారణముతో మరొక కేసు నమోదు చేసినట్లు తెలిపింది. తన భర్త పై గ్రామానికి చెందిన కొంతమంది పెద్దమనుషులు మహిళతో కుమ్మక్కై అక్రమ కేసులు బనాయించారాని, అంతేకాక పంచాయతీ పెట్టి తనకు జురిమానా విధించారని తన చావుకు గ్రామానికి చెందిన పెద్దమనుషులే కారణమంటూ వారి పేర్లు రాసి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపింది. మొదటగా పోలీసులు ఈ కేసును హడావిడి చేసి అనంతరం జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ప్రమేయంతో తాము ఏమి చేయలేమని చేతులు ఎత్తేయడంతో మండలంలో ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది.

సామిల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో పనిచేస్తున్న సామిల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వారికి కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో శేషయ్య అధ్యక్షతన నిర్వహించిన సామిల్ వర్కర్స్ యూనియన్ సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. సామిల్‌లో పనిచేస్తున్న కార్మికులను యాజమాన్యం పని గంటలు ఎక్కువ పెంచి వెట్టి చాకిరి చేసుకుంటూ కనీస వేతనాన్ని అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం దీపావళికి చేసు కోవలసిన నూతన వేతన అగ్రిమెంటు నేటికీ చేసు కోకుండా యాజమాన్యం రోజులు గడుపుతున్నదని తక్షణం యాజమాన్యం జోక్యం చేసుకొని కార్మికులకు చర్చలకు పిలిచి నూతన వేతన ఎగ్రిమెంట్ చేసుకోవాలని వారన్నారు. సమస్యలు పరిష్కరించని ఎడల కార్మికులం సమ్మెలోకి వెళ్తామని వారన్నారు కార్మికులకు కనీస వేతనం 26 వేలు. సంవత్సరానికి రెండు జతలు బట్టలు చెప్పులు కళ్ళజోళ్ళు ఇతర సామాగ్రిని అందించాలని వారన్నారు ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, అధ్యక్షులు శేషయ్య, కొండలు, గంటల శ్రీను, రమేష్, రాంబ్రహ్మం, ఖదీర్, పాల్గొన్నారు.

దినసరి కూలీలకు వేతనాలు పెంచాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను

నవతెలంగాణ-హుజూర్ నగర్ టౌన్

రైస్ మిల్లులో పనిచేస్తున్న దినసరి కూలీలకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. గురువారం స్థానికంగా జరిగిన రైస్ మిల్లుల దినసరి కూలీల జనరల్ బాడీ సమావేశం చింతల వెంకటమ్మ, మోదాల గోపమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైసుమిల్లర్స్‌తో గతంలో చేసుకున్న అగ్రిమెంట్ రెండు సంవత్సరాల పూర్తి అవుతున్నందున నూతన ఒప్పందం కోసం యాజమాన్యాలకు నోటీసు అందజేయాలని తీర్మాణించారు. గతంలో ఉన్న కూలిపై 50శాతం పెంచాలని, అలవెన్సులు అందజేయాలని వీటితోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.మంగమ్మ, మోదాలఆదెమ్మ, వై.పద్మ, అంజమ్మ, కారంగుల చంద్రకళ, పి.లింగమ్మ, భూలక్ష్మి, ఆర్. వీరమ్మ ,ఎం .రమణ ,ఎం .రాధా ,పి .సునీత, లక్ష్మి, సైదమ్మ, ఆదెమ్మ, లక్ష్మి, కమలమ్మ, అనిత పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | నవంబర్ 08, 2024 | www.navatelangana.com

మూసీ ప్రక్షాళనలో మొదటి అడుగు



- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-భువనగిరి

మూసీ ప్రక్షాళనకు మొదటి అడుగు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వలిగొండ మండలం సంగెం గ్రామ సమీపంలో మూసీ పరివాహక ప్రాంతంలో రేవంతన్న నిర్వహిస్తున్న మూసీ పునర్జీవ యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం వలిగొండ మండలం సంగెంలో సీఎం శుక్రవారం పర్యటించే మూసీ పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం 11:00 గంటలకు మూసీ ప్రక్షాళనలో మొదటి అడుగులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పునర్జీవ యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఏర్పాట్లను అధికారుల ద్వారా తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎంపీపీ వెంకటేశం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు సీఎం పర్యటన వివరాలు

నవతెలంగాణ-భువనగిరి

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటన వివరాలను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా ప్రత్యేక హెలికాప్టర్లో గురువారం ఉదయం 8.45 నిమిషములకు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 10 గంటలకు వైటిడిఏ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు వలిగొండ మండలం సంగేం గ్రామానికి చేరుకుంటారన్నారు. మూసీ పరివాహక ప్రాంత రైతులతో మూసీ నది వెంట పాదయాత్ర ద్వార భీమలింగం, ధర్మారెడ్డి కాల్వల్ని సందర్శిస్తారు. అనంతరం మూసి పరివాహ ప్రాంత రైతులతో సమావేశం అవుతారు. మూసీ మురికి కూపంలో కొట్టుమిట్టాడుతున్న రైతుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ వెళతారని తెలిపారు.

మూసీ ప్రక్షాళనతో పేదల జీవనస్థితిగతులు మార్పు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-భువనగిరి



మూసీ ప్రక్షాళన ద్వారా లక్షలాది మంది పేదల జీవన స్థితిగతులను మార్చాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈనెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ పాదయాత్రను పురస్కరించుకొని గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా సంగెం వద్ద ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో ఉన్న మూసీ నది రానురాను మురికి కూపంగా మారిపోయిందని, గడచిన 42 ఏండ్లుగా ఎన్నో ప్రభుత్వాలలో పనిచేసిన అనుభవం తనకుందని, మూసీ ప్రక్షాళనకు అన్ని ప్రభుత్వాలు ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదన్నారు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇది సాహసోపేతమైన చర్య అని అన్నారు. సాగునీటితో పాటు, తాగునీరు అందించడమే కాకుండా, మూసీ పరివాహక ప్రాంతంలోని లక్షలాది పేద ప్రజల జీవన పరిస్థితులను మార్చేందుకు తమ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేపట్టనున్నదని తెలిపారు. మూసీ పరివాహక రైతులు, ప్రజలు, కులవృత్తుల ఈతి బాధలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారికి మేలు చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి తన జన్మదినం రోజు మూసి పాదయాత్ర చేపట్టనున్నారని, ఈ కార్యక్రమానికి అందరూ సహకరించి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు మూసినది లక్షలాది మందికి సాగు, తాగునీరు ఇచ్చిందని, అలాంటిది ఈరోజు మూసి వెంట నడవలేని పరిస్థితి ఉందని, దుర్గంధంతో ఉన్న మూసీ నదిని దుద్దీకరణ తర్వాత సాగునీటిని, తాగునీటిని అందించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. మేనిఫెస్టోలో ఈ విషయాలు తాము పొందుపరచనప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి తన పుట్టినరోజున మూసీ నది వెంట పాదయాత్ర చేసి మూసీని శుద్దీకరణ చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. దీని ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు, రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, అందుకే మూసీ నది శాశ్వత పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరు మీద రూ.50 వేల కోట్లు, కాళేశ్వరం పేరు మీద రూ. లక్షల కోట్లను ఖర్చు చేసి రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేసిందని, కానీ మురికి కూపంగా మారిన మూసీ నది మాత్రం గుర్తుకు రాలేదన్నారు. ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ జి . సుధీర్ బాబు, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్డిఏ నాగిరెడ్డి, డీపీఓ సునంద రోడ్లు భవనాల శాఖ నల్గొండ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.

మంత్రులకు ఘన సన్మానం

పట్టణంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం పర్యటన వెళ్తూ భువనగిరి పట్టణ జగదపూర్ చౌరస్తాలో ఆగడంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బర్ల యాదిరెడ్డి, మల్లేశం, జహంగీర్, రహిమాన్, మజార్, బాలేశ్వర్, శరత్ యాదవ్ , గ్యాస్ చిన్న పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికలకు సీపీఐ(ఎం) వ్యతిరేకం

- పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



జెమిలీ ఎన్నికలను సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర గార్డెన్‌లోని దోడ వినోద్ రెడ్డి ప్రాంగణంలో జి.శ్రీనివాసాచారి, పిట్ట రాములు, మల్లెపెల్లి లలితల అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ 8వ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అంటూ బీజేపీ రాష్ట్రాల హక్కులను హరించే ప్రయత్నం చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా 14 వేల కోట్ల మంది నిరుద్యోగులు ఉన్నా ఉపాధి కల్పించడంలో బిజెపి పూర్తిగా విఫలం చెందిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో 18 శాతం చమురు ధరలు తగ్గినా దేశంలో పెట్రోల్ డీజిల్ కి ధరలు తగ్గించడం లేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆదాని రూ.100 కోట్లు ఇయ్యడం వెనుక రూ.2400 కోట్ల కథ ఉందన్నారు. ఆదాని 4 పరిశ్రమల స్థాపన కోసం చేసుకున్న ఒప్పందంలో భాగంగానే రామన్నపేట మండలం లో 'అంబుజ' సిమెంట్ పరిశ్రమ ఒకటి అన్నారు.

సుందరీ కరణ వెనుక పెద్దల ప్రయోజనం

మూసీ సుందరీకరణ వెనుక పెద్దల ప్రయోజనం దాగి ఉందని జహంగీర్ విమర్శించారు. సుందరీకరణ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని మూసీ పరివాహక ప్రాంతం వెంట 21కిమీ మేర విస్తరించి ఉన్న 12వేల మంది పేదల గుడిసెల్ని ఖాళీ చేయించి రిసార్ట్‌లు, హెూటల్లు ఏర్పాటు చేసేందుకే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మూసీ ప్రక్షాళనపై చిత్తశుద్ధి ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో 60 కిమీ పొడవున విస్తరించి ఉన్న మూసీ ఎందుకు చేయరని ప్రశ్నించారు. అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎందుకు అవుతుందన్నారు.

మండలానికి త్యాగాల చరిత్ర

సీపీఐ(ఎం) పార్టీలో నారాయణపురం మండలానికి త్యాగాల చరిత్ర ఉందని జహంగీర్ కొనియాడారు. పార్టీ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరులు ఇక్కడే జన్మించారన్నారు. అమరుల త్యాగాలు వృధా కావొద్దు అంటే మండలంలో పార్టీ నెంబర్1గా ఉండాలన్నారు. ఈ మహాసభలు పార్టీ అభివృద్ధికి ఒక మలుపు కావాలన్నారు. ముందుగా మహాసభల ప్రారంభ సూచికంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి జండా ఆవిష్కరణ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటుచేసిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి జహంగీర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, పిఎన్ఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి జక్కిడి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి,సీనియర్ నాయకులు సర్కంటి శ్రీనివాసరెడ్డి, దొంతగోని పెద్దులు, అయితరాజు గాలయ్య,మల్లెపల్లి లలిత, పిట్ట రాములు,చింతకాయల నరసింహ, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ముత్యాలు, గుండు నరసింహ, కృష్ణ, శివశట్టి లాలయ్య, అమరేందర్ పాల్గొన్నారు.

10 నుంచి డీవైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈ నెల 10, 11వ తేదీల్లో నిర్వహించనున్న డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల మల్లేష్ కోరారు. గురువారం ఆయన మండలంలోని వడపర్తి గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. వలిగొండ మండల కేంద్రంలో జిల్లా మహాసభలు జరగనున్నాయని, జిల్లా వ్యాప్తంగా ఈ మహాసభలకు 300 మంది హాజరుకానున్నట్లు తెలిపారు.యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తూ భవిష్యత్ కార్యాచరణమే రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు పాండాల మైసయ్య, పాండు, కృష్ణ, నరేష్‌లు పాల్గొన్నారు.

సీఎం ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



నేడు జిల్లాలో సీఎం మూసీ పర్యటన సందర్భంగా ఎన్నికల హామీ మేరకు ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కమిటీ నాయకులు ఆర్.జనార్ధన్, చెక్క వెంకటేష్, ఇక్కిరి సహదేవ్, నంద గంగేశ్‌లు డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం ఆర్యవంశ భవన్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించే విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించి మోసం చేసిందో.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదే విధంగా వ్యవరిస్తున్నారని విమర్శించారు. అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు సముద్రాల సత్యం ,కామిటికారి అశోక్,బాంబే రవి, ఎలగల కుమారస్వామి, మంచన మల్లేష్, వీరబోయిన స్వామి,ఇక్కిరి సహదేవ్, దార ఉదయ్ పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన ఈ ప్రాంత వాసుల దీర్ఘకాలిక కోరిక

- సూపర్ బగ్ అనే బ్యాక్టీరియాకు నిలయంగా మూసీనది
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



పూర్తిస్థాయిలో విషతుల్యంగా మారిన మూసీ నది ప్రక్షాళన చేయాలని మూసీ నది పరివాహక ప్రాంత గ్రామాల్లోని ప్రజల దీర్ఘకాలిక కోరిక అని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలియజేశారు. గురువారం మండల కేంద్రంలోని జెపి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలోని 80 శాతం మంది మూసీ నీటిని సాగునీరుగా, తాగునీరుగా ఉపయోగించు కుంటున్నారని ఆయన తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి పునర్జీవనం కల్పించాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృఢ నిశ్చయంతో ఈ ప్రతిష్టాత్మకమైన మూసీ నది ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టారని ఆయన తెలిపారు. హైదరాబాదులో మురికి నీరు తో పాటు చుట్టుపక్కల ఉన్న కంపెనీల రసాయన వ్యర్థపదార్థాలు నదులు కలిసి విషతుల్యంగా మారిందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన వివరాల ప్రకారం సూపర్ బగ్ అనే బ్యాక్టీరియా ఈ నదిలో ఉందని దీని ద్వారా కిడ్నీ చర్మవ్యాధులు శ్వాసకోశ వ్యాధులు రావడంతో పాటు మహిళల్లో గర్భస్రావాలు రావడం, పశువులు సూడుకి రాకపోవడం జరుగుతుందన్నారు. దీనిని ఇలాగే వదిలేస్తే భవిష్యత్తులో నోమ్యాన్ జోనుగా ఈ పరివాహ ప్రాంతం మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నేడు వలిగొండ మండలంలోని మూసీ నది పరివాహ ప్రాంతంలో సీఎం పర్యటించి కాలుష్యంగా మారిన మూసీ నది ని పరిశీలించనున్నారని అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అత్యంత శ్రద్ధతో పనులు పూర్తి చేశారని ఆయన తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో ధర్మారెడ్డి పల్లి కాలువలో నీరు పాటించలేదని, మేము వచ్చిన ఈ కొద్ది నెలల్లోని కాలువలో నీరును పారించి నియోజకవర్గంలోని రామన్నపేట, చిట్యాల, నార్కట్ పల్లి మండలాల్లోని అనేక చెరువుల నింపామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పి ఎస్ సి ఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ గౌడ్, గుత్త నరసింహారెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మహమ్మద్ రేహాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమిరోద్దీన్, గోదాస్ పృథ్విరాజ్, ఎండి అక్రమ్, అప్పం లక్ష్మీనర్సు, మాదూరి జ్యోతి రామచంద్రరావు, గాదే శోభారాణి, సాలూరు లింగం, గురుకు శివ, నల్ల శ్రీనివాస్ రెడ్డి, ఉయ్యాల నరసింహ తదితరులున్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, భువనగిరి, చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీ నెరవేర్చాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు మూర్తి అన్నారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చింతల శివ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేండ్లుగా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. పత్రికా ప్రకటనకే పరిమితం అవుతున్న ఈ ప్రభుత్వం హామీల విషయంలో శూన్యం ప్రదర్శిస్తుందని తెలిపారు. రేపు జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న రేవంత్ రెడ్డి భువనగిరి, చౌటుప్పల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీ నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో కుల గణన కోసం ప్రభుత్వ టీచర్లను కేటాయించి, ఒక్కపూట బడులు, తర్వాత సర్వే చేయడం కోసం పాఠశాలలకు పూట సెలవు నిర్ణయం వెనక్కి తీసుకోవాలన్నారు. పాఠశాలను యథాతవిధంగా కొనసాగించాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వే విధులను నిర్వర్తించాలని తీసుకున్నటువంటి నిర్ణయం వల్లన పేద విద్యార్థులు విద్యపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. చదువులకు ఆటంకాలు లేకుండా సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట శివాని, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు ,కాసుల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు జగన్, శ్రీనివాస్, నరేందర్, పర్వీన్, వెంకటేష్ పాల్గొన్నారు.

అపరిష్కృత పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి



ఎన్నికల ముందు హడావుడిగా పనులు ప్రారంభించి పెండింగ్ పెట్టిన టవర్స్ పనికి రూ.4కోట్ల 50 లక్షల పెండింగ్ బిల్లులను ఇప్పించి భువనగిరిలోని మెయిన్ రోడ్‌లో గల టవర్స్‌కు 33 కేవీ 11 కేవీ లైన్లను కలుపుతున్న పనులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణ ప్రధాన రహదారికి ఇరువైపులో ఉన్న టవర్స్‌కు లైన్లో కలపడం వల్ల పహాని నగర్ బంజారాహిల్స్ ఓంకార్ నగర్ తాతా నగర్ విద్యానగర్‌లోని ప్రజలకు మేలు జరిగుతుందన్నారు. ఈ పనులను 45 రోజులలోపు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను పూర్తి చేయడంతో పాటు నూతన పనులు చేసి పట్టణాన్ని సుందరీ కరణ చేయడమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ సభ్యులు రవికుమార్, మున్సిపల్ చైర్మెన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ జహంగీర్ కౌన్సిలర్ నరసింహ పాల్గొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి



- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పోలీస్ అధికారులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్లో ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడం కోసం పోలీస్ స్టేషన్ సందర్శించినట్లు తెలిపారు. సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్లో రికార్డుల తోపాటు రిసెప్షన్ తీరు సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సందర్శనకు వచ్చిన బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించి వారికి విలువైన సలహాలు, సూచనలు అందజేశారు. వారి వెంట బీబీనగర్ ఎస్ హెచ్ ఓ .ప్రభాకర్ రెడ్డి, బీబీనగర్ పిఎస్ ఎస్ఐ .రమేష్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాల నగరం గ్రామానికి చెందిన కనకపోయినా మదర్ గురువారం మృతి చెందడంతో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మదార్ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేష్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ నాగు ఆంజనేయులు, మందడి గోపాల్ రెడ్డి, మండల జానీ, బంధారపు వెంకటేష్, కృష్ణ, మేకల నరేష్, కేస సాయి ఉన్నారు.

లారీ ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-వలిగొండరూరల్

లారీ బైక్ ఢీకొని యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని టేకులసోమారంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఎగ్గె నవీన్(27) అను యువకుడు వృత్తిరీత్యా భువనగిరిలో ఎచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. రోజు మాదిరిగా విధులు నిర్వర్తించుకొని తన మోటార్ సైకిల్‌పై ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో మండలంలోని టేకులసోమారం వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢికొట్టడంతో నవీన్ తలకు బలమైన గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ తెలిపారు.

కులగణన దేశానికే రోల్ మోడల్

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్



కులగణన దేశానికే రోల్ మోడల్ కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుండి నిర్వహిస్తున్న కులగణన సర్వేను స్వాగతిస్తున్నామని తెలిపారు. కులగణనలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. కోటి 17లక్షల పైచిలుకు కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. కులాలవారిగా డేటా లేకపోతే బీసీలకు కోటా దక్కదని తెలిపారు. బీసీ కులగణన జరుగకుండా బీజేపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కులగణన పట్ల బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్, బీజేపీ నాయకులు కిషన్‌రెడ్డి తమ వైఖరి ఏమిటో తెలపడం లేదన్నారు. మీరు నోరు మెదిపి మీ వైఖరేంటో స్పష్టంగా చెప్పాలని ప్రశ్నించారు. డీకే.అరుణ, రాజాసింగ్, బండి సంజయ్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి లాంటి వారు కులగణన దేనికోసమని అడగడం సిగ్గుచేటన్నారు. పూటకో పార్టీ మార్చే మహేశ్వర్‌రెడ్డి కులగణన గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. ఇప్పటికైనా బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కులగణనపై వైఖరి తెలియజేయాలని కోరారు. లేనిపక్షంలో ఎన్నికల సమయంలో ప్రజలే తగిన బుద్ధిచెప్తారని హెచ్చరించారు. బీసీలకు రాజకీయంగా చైతన్యం ఉందన్నారు. బీసీలపై కుట్రలు మానకపోతే తగిన సమయంలో బుద్ధిచెప్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్‌గౌడ్, జిల్లాకార్యదర్శి శ్రీనివాస్, వెంకటేశం, సతీశ్, నరేశ్, భరత్‌సాయి, నవీన్, పవన్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని ధర్నా

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట పట్టణంలోని సుభాష్ రోడ్డు కురుమవాడకు వెళ్లే పాత చాపల మార్కెట్ వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ డిమాండ్ చేశారు. గురువారం అసంపూర్తిగా ఉన్న రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. రామన్నపేట పట్టణంలో ప్రధాన కూడలిగా ఉన్న కుమ్మరి వాడకు వెళ్లే రోడ్డు వద్ద విస్తరణ పనులు మధ్యలోనే అసంపూర్తిగా నిలిచిపోయాయని వారు తెలిపారు. ఇక్కడ కేవలం డస్ట్ ఎత్తుగా పోసి వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మరమ్మతులు చేయని పక్షంలో పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 8న నిర్వహించే సీపీఐ(ఎం) రామన్నపేట మండల మహాసభలను జయప్రధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నరేందర్, బాలరాజు, సోములు, ఆంజనేయులు, సత్యం, సత్యం, వెంకటేశ్వర్లు, ప్రతాప్, రమేష్, టి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్చిన అధికారులు

నవతెలంగాణ-రామన్నపేట




మండలంలోని దుబ్బాక గ్రామ పొలిమేరలో ఉన్న విశాల్ పౌల్ట్రీ ఫార్మ్‌లో సుమారు బీహార్ రాష్ట్ర 18 వలస కుటుంబాలు పనిచేస్తున్నారు. వారి పిల్లలు ఏ చదువు లేకుండా పౌల్ట్రీ ఫామ్‌లోని తిరుగుతూ ఆడుకుంటుండగా నవతెలంగాణ పరిశీలించి, 1098 చైల్డ్ హెల్ప్ లైన్‌కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు గురువారం పౌల్ట్రీ ఫార్మ్‌లా సందర్శించి, 24 మంది బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తించి దుబ్బాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 17 పిల్లలను, ఏడుగురు చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించారు. విద్యార్థులు పౌల్ట్రీ ఫార్మ్ నుండి పాఠశాలకు వెళ్లడానికి విశాల్ పౌల్ట్రీ ఫార్మ్ యాజమాన్యం రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో సీడీపీఓ వెంకటరమణ, సూపర్వైజర్ బలమణి, సోషల్ వర్కర్ మత్సగిరి పాల్గొన్నారు.

దుర్గంధం నుండి కాపాడండి మహాప్రభో



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలోని రైల్వే గేట్ వద్ద, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులలో నిర్లక్ష్యం కారణంగా మురుగునీరు జాతీయ రహదారి రోడ్డుపై పైకి రావడంతో గబ్బు, దుర్గంధం వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీ బాలాజీ సిమెంట్ షాపు నిర్వాహకులు ఏనుగుల మధు గురువారం నవతెలంగాణకు తెలిపారు. మురుగునీరు వచ్చి చేరడంతో మెయిన్ రోడ్ కంపు కంపుగా మారిందని, అండర్ డ్రయినేజీ పనులు సక్రమంగా జరగకపోవడంతో షాపు నిర్వాహకుల గోసవర్ణనాతీతమన్నారు. అండర్ గ్రౌండ్ నిర్మాణం తర్వాత మూసే క్రమంలో గృహ సముదాయాల నుండి వచ్చే మురుగునీరు డ్రైనేజీలో మట్టి పోసి దుకాణదారులు నింపివేయడంతో నేరుగా రోడ్లపై వస్తున్నాయన్నారు. మున్సిపల్ అధికారులు, పట్టించుకోవడంలేదని చెప్పారు.



విషపూరిత క్యూలేక్స్, ఎనాఫిలిస్, తెల్ల మచ్చలతో కూడిన దోమలు విపరీతంగా పెరిగిపోయాయని వాటి ద్వారా అంటువ్యాధులు వచ్చి అతలాకుతలమయ్యారని, మెరుగైన ఆరోగ్యం కొరకు ఆస్పత్రుల చుట్టూ తిరిగి వేల రూపాయలలో ఖర్చు చేసుకున్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో కొన్ని చోట్ల మంచినీళ్లు సైతం కలుషితంగా మారాయని, డ్రైనేజీ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలన్నారు. మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కమిషనర్ కే లక్ష్మి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | నవంబర్ 08, 2024 | www.navatelangana.com

విద్యుత్ డివిజన్ 327 యూనియన్ అధ్యక్షునిగా ఆంజనేయులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యుత్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షునిగా వై.ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సంఘం జిల్లా సెక్రటరీ ఎం.సురేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన నూతన కమిటీ ఎన్నుకున్నారు. సెక్రెటరీ పి.రాజేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్‌కె.అబ్దుల్లా పాషా, కోశాధికారిగా పి.హరికిషన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అమర్‌కుమార్, జి.ముత్తయ్య శ్రీరాములు, వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, సత్తార్, పాండురంగా తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన వర్షిత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



నవంబర్ తేదీ 3,4,5 తేదీలలో కామారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 ఖో-ఖో పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనాజీపురంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థిని యం.వర్షిత మంచి నైపుణ్యాన్ని కనబరిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగవర్ధన్ రెడ్డి తెలిపారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన ఎం.వర్షితను, విద్యార్థిని ఎంపికలో ఫిజికల్ డైరెక్టర్ కృషి ఎంతగానో ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్వాయి నాగ వర్ధన్ రెడ్డి, ఏ ఏ పీ. సి చైర్పర్సన్ రాయపురం ప్రీతి ,మాజీ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం, మాజీ ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు, అభినందించారు.

రబీలో 98 , యాసంగిలో 44 శాతం సీఎంఆర్ లక్ష్యం పూర్తి

- 100శాతం పూర్తి చేయడం కోసం అధికారుల ప్రయత్నాలు
- ఈనెల 30 వరకు పొడిగింపు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కస్టమ్స్ బిల్లింగ్ రైస్ (సీఎంఆర్) మిల్లులు ప్రభుత్వానికి తిరిగి చెల్లించడంలో వెనుకబడిపోయారు. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో వానాకాలం, యాసంగి సీజన్‌లో కొన్న ధాన్యాన్ని ప్రభుత్వం జిల్లాలోని మిల్లర్లకు కేటాయించారు.ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి బియ్యం ఇచ్చేందుకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అక్టోబర్ చివరి వరకు గడువు విధించింది.కాగా అక్టోబర్ చివరి నాటికి లక్ష్యం పూర్తి కాకపోవడంతో నవంబర్ 30కి పొడిగించినట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు.అందుకోసం అధికారులు మిల్లర్లపై తనిఖీలు చేపట్టి వెనుకంజువేశారు. త్వరగా సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తిచేసేలా అధికారులు మిల్లర్లపై ఒత్తిడి చేస్తున్నారు. వానకాలంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 98 శాతం బియ్యాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చారు. వర్షాకాలం సీజన్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,65, 197 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లర్లకు ఇవ్వగా, మిల్లర్లు ప్రభుత్వానికి 1,80,204 మెట్రిక్ టన్నులు ఇవ్వాల్సి ఉండగా 1,77,309 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారు. ఇంకా 2895 మెట్రిక్ టన్నులు ఇవ్వాల్సి ఉంది. మీగత 2 శాతం ఈనెల ఆఖరిలోపు కంప్లీట్ చేస్తామని అధికారులు చెప్తున్నారు.



యాసంగి సీజన్...

యాదాద్రి భువనగిరి జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించి యాదాద్రి భువనగిరి జిల్లా 44 శాతం మాత్రమే సీఎంఆర్‌ను ప్రభుత్వానికి ఇచ్చారు. మిగతా 56 శాతం ధాన్యాన్ని ఇవ్వాల్సి ఉంది. యాసంగి సీజన్‌లో యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,70, 635 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం మిల్లర్లకు ఇచ్చింది.మిల్లర్లు సీఎంఆర్ రైసును 1, 81 వేల 325 మెట్రిట్ టన్నుల ధాన్యాన్ని ఇవ్వాల్సి ఉండగా కేవలం 79,622 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం మాత్రమే అందజేశారు.ఇంకా లక్షా17 వందల 3 మెట్రిట్టనుల బియ్యాన్ని ఇవ్వాల్సి ఉంది. ఇంకా లక్షా1, 17 వందల మెట్రిక్ టన్నుల పై చిలుకు సీఎంఆర్ ప్రభుత్వానికి బకాయి ఉండడంతో అక్టోబర్ 31వ తేదీ గడువును నవంబర్ 30 వరకు పొడిగించారు. కాగా మిల్లుల్లో దాన్నే ఉందా లేదా అని అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తూ, సీఎంఆర్ ప్రభుత్వానికి తిరిగిపించడంలో అధికారుల అలసత్వంపై ఆరోపణలు ఉన్నాయి.

తనిఖీలు చేపట్టిన అధికారులు...

ఇల్లు దానే ఉందా లేదా అని తెలుసుకునేందుకు భారత ఆహార సంస్థ అధికారుల అక్టోబర్ 6 తేదీన తనిఖీలు చేపట్టారు. ఒక రోజు పాలు మిల్లులలో తనిఖీలు చేసి మధ్యలోనే నిలిపివేశారు. మధ్యలోనే ఎందుకు నిలిపివేశారని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

లక్ష్యాన్ని చేరింది రెండు రైస్‌మిల్లులే..

36 రైస్ మిల్లులకు గాను రబీ సీజన్‌లో రెండు రైస్‌మిల్లులు మాత్రమే 100% సీఎంఆర్ ను ప్రభుత్వానికి అందజేశాయి. మిగతా 34 రైస్ మిల్లులు తమ లక్ష్యాన్ని చేరుకోవాల్సి ఉంది.

సీఎంఆర్ ఇవ్వని రైస్ మిల్లులపై చర్యలు తీసుకుంటాం
జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జగదీష్‌కుమార్

ప్రభుత్వ నిబంధనల మేరకు రైసును ప్రభుత్వానికి ఇవ్వని రైస్‌మిల్లర్ల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం.సీఎంఆర్ రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి తిరిగి ఇవ్వడం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా మిల్లర్లు ముందంజలో ఉన్నారు.గడువులోగా చెల్లించేలా ఒత్తిడి తెస్తున్నాం.

గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాడుదాం

- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరాం నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ఐక్యంగా పోరాడుదామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ పిలుపునిచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల భవనంలో గిరిజన సంఘం సీనియర్ నాయకులు సభావట్ పాపా నాయక్ అధ్యక్షతన జరిగిన నల్గొండ జిల్లా గిరిజన సంఘం జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మనాయక్, ఆర్ శ్రీరాంనాయక్‌లు హాజరయ్యారు. శ్రీరాంనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో హడావిడి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు గిరిజన శాఖ మంత్రిని కూడా నియమించకపోవడం సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. తక్షణం గిరిజన శాఖ మంత్రిని నియమించి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలు గిరిజనుల పాలిట శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ సంరక్షణ నియమాల పేరుతో కోట్లాదిమంది గిరిజనులను అడవుల నుండి వెళ్లగొట్టి అంబానీ ఆదానీలకు అటవీ సంపదను కట్టబెట్టేందుకు 2023 లో అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చారని అన్నారు. రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులను కాలరాసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. గిరిజనుల సంస్కృతీ, సాంప్రదాయాలపై మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది గిరిజనుల ఉనికిని ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎల్.ఎర్ర నాయక్, బి.నాగేశ్వరరావు, ఎం.రవి నాయక్, డి .శ్రీను నాయక్, సూర్యాపేట జిల్లా నాయకులు భూక్యా పాండు నాయక్, ఎం బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

జిల్లా అధ్యక్షులుగా బాణోత్ నాగేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శిగా లావుడియా ఎర్రనాయక్, గౌరవ అధ్యక్షులుగా సభావత్ పాపా నాయక్, ఉపాధ్యక్షులుగా ఎం రవి నాయక్, ధీరావత్ శ్రీను నాయక్, రమావత్ హనుమంతు నాయక్, సహాయ కార్యదర్శిలుగా మాలోత్ వినోద్ నాయక్, దేశ్ రామ్ నాయక్, జాటోత్ రవి నాయక్ తో పాటు మొత్త 19 మందితో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎర్రజెండా లేని పోరాటాలు లేవు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం,పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-మర్రిగూడ



ఎర్రజెండా లేని పోరాటాలు లేవని అనునిత్యం కార్మిక, కర్షక,విద్యార్థి,యువకుల,మహిళల సమస్యల కోసం పోరాటం చేసేది ఎర్రజెండా నేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం పాలడుగు, నాగార్జున అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల 8వ మహాసభలో వారు మాట్లాడారు. కార్మిక, ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) అండగా ఉంటుందన్నారు. పట్టణ ప్రజలకు ఆస్తితో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని మొదటగా పోరాటం చేసింది సీపీఐ(ఎం) అని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదని, ఏదో ప్రభుత్వం నామమాత్రంగా ఐకేపీ, సీసీఐ కేంద్రాలను ప్రారంభించి చేతులు దులుపుకుందన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న సమస్యలను పరిష్కరించి,పంటకు తేమను పరిగణనలోకి తీసుకోకుండా కొనుగోలు చేపట్టాలని కోరారు. మద్దతు ధర రాక చేసిన అప్పులు తీరక రైతాంగం ఆత్మహత్యలకు నేటికీ పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు భరోసా నిధులు విడుదల చేయాలని,ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షలోపు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి,మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బోట్ట శివకుమార్, మండల కమిటీ సభ్యులు నీలకంఠ, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, గడగూటి వెంకటయ్య ,దామెర లక్ష్మమ్మ, రామలింగా చారి,మల్ రెడ్డి నరసింహారెడ్డి, నారోజు చారి, నారోజు అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపై అనుచిత వ్యాఖ్యలు సరికావు

నవతెలంగాణ-చిట్యాల

ప్రతిరోజు నియోజకవర్గ అభివృద్ధి కి పాటుపడుతున్న భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి పై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని కాంగ్రెస్ జిల్లా నాయకులు పోకల దేవదాస్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని పాలసీతలీకరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రాంత ప్రజలకు మూసీ సుందరీకరణ పై విదేశాలలో అధ్యయనం చేసి ఇక్కడ ప్రజలకు రైతులకు తాగునీరు, సాగునీరు రావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాత్రం నమ్ముకున్న వ్యక్తులను తన స్వార్థం కోసం వాడుకొని, పార్టీ మారిన చరిత్ర అని విమర్శించారు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన పొరపాట్లను సీఎం రేవంత్ రెడ్డి సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంక రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒకే సారీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు.బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆయన ఉనికి కాపాడుకోవడానికి రైతులను ధాన్యం పేరు మీద రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వెంటనే ఎంపీపై చేసిన మాట్లాడిన భాషను మార్చుకోవాలని కోరారు. మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం మాట్లాడుతూ పెద్ద కాపర్తి గ్రామంలో 33 రోజులుగా రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని రైతులను మాజీ ఎమ్మెల్యే రెచ్చగొట్టడం సరికాదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దుబ్బాక అమరేందర్‌రెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య, ఎద్దుల పూరి కృష్ణ, వనమ వెంకటేశ్వర్లు, ఏర్పుల పరమేశం, కొసనం అశోక్, రంగ వెంకటేశ్వర్లు తదితరు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే 12 నుండి సమ్మె

- సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి దండంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-క్లాక్‌టవర్



సీపీఐ(ఎం), టీడీపీ మద్దతు గత 4 రోజులుగా స్థానిక సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షలు చేస్తున్న మున్సిపల్ పాలకవర్గం స్పందించకపోవడం సిగ్గుచేటు అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. గురువారం నల్గొండ మున్సిపాలిటీ ముందు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 4వ రోజు కొనసాగినవి. ఈ సందర్భంగా సత్తయ్య హాజరై మాట్లాడుతూ సుమారు ప్రతి కార్మికుడికి రూ.40 వేల పెండింగ్ ఏరియర్స్ రావాల్సి ఉండగా గతంలో ఆందోళన జరిగిన సందర్భంలో విడతల వారీగా ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. బట్టలు, చెప్పులు, సబ్బులు, టవల్స్, నూనె, రైన్ కోట్లు, గత రెండేడ్లుగా ఇవ్వకుండా టెండర్లు వేస్తున్నామనే పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. పండుగలు ఆదివారం సెలవులు అమలు చేయకుండా మున్సిపల్ కార్మికులతో వెట్టిచాకిరి చేయించు కుంటున్నారన్నారు. తక్షణమే మున్సిపల్ కమిషనర్ అధికారులు యూనియన్ నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

దీక్షలకు సీపీఐ(ఎం), టీడీపీ మద్దతు

మున్సిపల్ కార్యాలయం ముందు పెండింగ్ ఏరియల్స్ ఇతర సమస్యల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న మున్సిపల్ కార్మికుల దీక్షా శిబిరానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, టీడీపీ నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్వి యాదవ్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ఎంతో కష్టపడి పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీసం బట్టలు కూడా ఇవ్వలేని దుస్థితిలో మున్సిపల్ పాలకవర్గం ఉండడం దురదృష్టకరమని అన్నారు. తక్షణమే పాలకవర్గ స్పందించి సమస్యలు పరిష్కరించని యెడల 12 నుండి చేసే సమ్మెకు అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్తా దీక్షా శిబిరానికి హాజరై మద్దతు ప్రకటించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సలివొజు సైదాచారి, అద్దంకి నరసింహ నాయకులు కోట్ల అశోక్ రెడ్డి మున్సిపల్ యూనియన్ నాయకులు పాలడుగు వెంకటేశం కత్తుల సావిత్రి మాగి యాదయ్య, రమణమ్మ మల్లమ్మ కందికట్టే యాదయ్య కాశయ్య పాల్గొన్నారు.

ఆర్‌టీసీ ఆంక్షలు ఎత్తివేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఆర్టీసిలో యూనియన్లపై వున్న ఆంక్షలను ఎత్తివేయాలని, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని, ఆర్టీసి నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించి, అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీఎస్ ఆర్టీసీస్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ రీజియన్ కమిటీ సమావేశం రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశం లో అనేక అంశాలపై తీర్మానాలను అమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, జరుగుతున్న కార్మిక ఆందోళనలు గురించి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను 11 నెలలు గడచినా నెరవేర్చలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నియమించిన ఎంప్లాయీ వెల్ఫేర్ బోర్డులను కొత్తవారితో నింపాలని ఆర్టీసిని ఆదేశించి, పాత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తామన్న సంకేతం పంపారని, ఇది సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్టీసి కార్మికులకు 2017 వేతన పెంపుదలపై ఏకపక్షంగా ప్రకటన చేసిందన్నారు. కార్మిక సంఘాలతో కనీసం చర్చించలేదు. వారి అభిప్రాయాలు పరిగణన లోకి తీసుకోలేదన్నారు. ప్రజాతంత్ర హక్కుల పునరుద్ధరణ కోసం జరిగే ఆందోళనలో కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, యాదగిరిగుట్ట, దేవరకొండ, నార్కట్పల్లి డిపో కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు వి లక్ష్మయ్య, జి రమేష్ ,బొడ స్వామి, నరసింహయ్య, కృష్ణయ్య శ్రీ కంట్లం, పిచ్చయ్య బుచ్చయ్య, పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకోప్పుల సైదులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడలో జరిగిన బీసీ గర్జన సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు తెలిపారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ బీఫామ్ ఇచ్చి మంత్రులు ఎమ్మెల్యేలు మల్లన్న గెలుపు కోసం తీవ్రంగా కష్టపడి గెలిపిస్తే అటువంటి పార్టీ పైన మంత్రులపైన ఎమ్మెల్యేల పైన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్ ,మండల కాంగ్రెస్ నాయకులు బొంగరాల కిరణ్, పానుగోతు మల్సూర్, ఇస్లావత్ కృష్ణ, కుక్కల సురేష్, ధీరావత్ లింగా నాయక్, దైద సురేష్ ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు కులగణనను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనని రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్‌లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. కుల గణన వల్ల రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ లు అందరికీ విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో సమన్యాయం జరిగే అవకాశం ఉందని, రాజకీయాల లో కూడా చట్టపరంగా అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సదర్ సమ్మేళనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో యాదవసంఘం కార్యాలయంలో రేపు శ్రీకృష్ణ యాదవ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సదర సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పుట్ట వీరేశ్ యాదవ్ మాట్లాడుతూ సదర్ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాజ్యసభ సభ్యులు మందడి అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎంపీలు రాజ్యసభ సభ్యులు ప్రముఖులు విచ్చేస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బెల్లి చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యక్షులు గుండేబోయిన సురేష్ యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్, సిరబోయిన మల్లేష్ యాదవ్, భువనగిరి పట్టణ అధ్యక్షులు మర్రి పాండు యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు ర్యకల రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్యఅశోక్ యాదవ్ పాల్గొన్నారు.

రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని అనాజిపురం గ్రామంలో రైతుసదస్సును ప్రొఫెసర్ జయంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, వ్యవసాయ కళాశాల, రాజేంద్ర నగర్, హైదరాబాద్ విద్యార్థినులు సంయుక్తంగా రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శను రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉద్యాన, పట్టు శాఖాధికారి కే.సుభాషిణి మాట్లాడుతూ యాసంగిలో ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని తద్వారా పంట మార్పిడి చేయడమే కాకుండా, అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని వివరించారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.బి.అనిల్ కుమార్ మాట్లాడుతూ యాసంగిలో వరి నారు నవంబర్ 20 నుండి డిసెంబర్ 20 వరకు వేసుకోవాలన్నారు. శాస్త్రవేత్త సునీత పంటలను నష్టపరుస్తున్న కోతుల, అడవి పందుల మరియు పక్షులను నియంత్రించే యాజమాన్య చర్యలను తెలిపారు. ఉద్యానశాఖాధికారి మాధవి పామాయిల్ సాగులో సబ్సిడీల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖాధికారి పద్మజా రాణి, వ్యవసాయాధికారి మల్లేష్ ప్రసంగించారు. రైతు సదస్సు అనంతరం రైతులు ప్రదర్శనను తిలకించారు. వ్యవసాయ విస్తరణ అధికారులైన శ్రీశైలం, లావణ్య, సతీష్, అభ్యుదయ రైతులు బద్దలు మల్లేష్, మల్లేషమ్, చంద్రయ్య, కంచి మల్లయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, నాగయ్య మొదలగు రైతులు హాజరైనారు. ప్రైవేటు సంస్థల ప్రతినిధులు- సాయికృష్ణ (ఇఫ్కో) డాక్టర్ అన్వేష మరియు హరీష్ (గర్డా కెమికల్స్) మరియు ప్రసాద్ (కోరమాండల్ ఇంటర్నేషనల్) రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ వేణు, విజయకాంత్, రూప పాల్గొన్నారు.


నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నప్పటికీ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన అభివృద్ధి కొరకు నిధులు ఏమాత్రం కేటాయించలేదని, జన్మదిన వేడుకలు మాత్రం యాదగిరిగుట్టలో జరుపుకుంటున్నారని మదర్ డెయిరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి నవతెలంగాణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం పాడి రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఆరుగాలం శ్రమించి రైతు పండించిన పంట మార్కెట్‌కి తీసుకువస్తే, అకాల వర్షాలకు వడ్లు తడిసిపోతున్నాయని మెరుగైన సౌకర్యాలు మార్కెట్లలో కల్పించాలని సూచించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ వంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



పట్టణానికి చెందిన బియ్యం వ్యాపారి గుంటూరు చంద్రశేఖర్ తన తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థంగా గురువారం తన సోదరులు గుంటూరు శ్రీనివాస్, రామ్మోహన్, తల్లి అరుణలతో కలిసి పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్‌లోని 150 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, క్యాంప్‌లోని పోస్టాఫీస్, మెయిన్ పోస్టాఫీస్ వద్ద 4 సిమెంట్ బెంచీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రామ్మోహన్, ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు భాష్యనాయక్, సుదర్శన్‌రెడ్డి, జానయ్య, ఆదిలక్ష్మీ, వెంకటలక్ష్మీ , భూలక్ష్మీ , విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను విజయవంతం చేయండి

నవతెలంగాణ-దామరచర్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి,కుల సర్వే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కు దామరచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ బంటు కిరణ్ కోరారు. దామరచర్ల లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ నెల 9 నుండి మీ ఇంటికి సమగ్ర కుటుంబ సర్వే కోసం వచ్చే ఎన్యుమారేటర్స్ అడిగే అన్ని వివరాలు తెలియజేయాలని చెప్పారు. అందుకు గాను కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్స్ , రేషన్ కార్డు ,భూమి పాస్ బుక్ లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సర్వే ద్వారా తెలంగాణ ప్రభుత్వం కుటుంబ స్థితిగతులపై సమగ్ర సమాచారాన్ని సేకరించి,భవిష్యత్తు సంక్షేమ పథకాల రూపకల్పనలో ఉపయోపడే విధంగా ఉపయోగించు కోనున్నారని చెప్పారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు సరి కాదు

నవతెలంగాణ-హాలియా

ఈడ బ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల ఎస్సీ ఎస్టీ, బీసీ వర్గాల రిజర్వేషన్లకు మంగళం పాడినట్లు అయిందని టీఆర్‌జీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ కొర్ర శంకర్ నాయక్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆవిష్కరణ సభ కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. దేశవ్యాప్తంగా పార్లమెంట్లో బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్రవర్ణాలలో పేదలకు రిజర్వేషన్ అనే పేరుతోటి ఒక్క శాతం అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కరెక్ట్ కాదన్నారు. ఈనెల10న హైదరాబాద్‌సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో నూతనంగా ఆవిష్కరిం చబడుతున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం సభకు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు రమావత్ నరేష్ నాయక్, మాజీ సర్పంచ్ కోర్ర రవి నాయక్ ,నాయకులు రమావత్ లాలూ నాయక్, హనుమంతు, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కొత్త, పాత నేతల మధ్య విబేధాలు

- దూషించుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, సింగిల్విండో చైర్మెన్

నవతెలంగాణ-మోత్కూరు



మండలంలో కాంగ్రెస్ గ్రూప్‌వార్ రోజురోజుకు ముదిరిపోతోంది. పాత, కొత్త నేతల మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్నాయి. నిన్నటి వరకు లీడర్ల మధ్య అంతర్గతంగా ఉన్న వర్గపోరు కాస్త తాజాగా వీధికెక్కి బహిరంగంగానే తిట్టుకుంటున్నారు. తాజాగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి సింగిల్ విండో చైర్మెన్ అయిన పేలపూడి వెంకటేశ్వర్లు నువ్వెంత అంటే నువ్వెంత అంటూ బూతులు తిట్టుకున్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే సామేల్‌తో గెస్ట్‌హౌస్ రీఓపెనింగ్ ప్రోగ్రాం ఉండగా కాంగ్రెస్ లీడర్లంతా హాజరయ్యారు. పార్టీలు మారిన లీడర్లు, బీఆర్ఎస్ నుంచి వచ్చిన లీడర్లు ఓవరాక్షన్ చేస్తున్నారని, పదేళ్లు పార్టీని నమ్ముకుని ఎన్నో అవమానాలు, ఇబ్బందులు పడి పని చేశామని, అధికారం వచ్చాక పార్టీలో చేరిన కొందరు డామినేట్ చేస్తున్నారని మండల అధ్యక్షుడు సత్యనారాయణ రుసరుసలాడారు. దీంతో ఆ ఇద్దరు లీడర్ల మధ్య మాటామాట పెరిగి తిట్టుకున్నారు. అక్కడే ఉన్న మిగతా లీడర్లు వారిద్దరిని వారించినా తీవ్రస్థాయిలో దూషించుకున్నారు. ఎమ్మెల్యే సామేల్ కాన్వాయ్ వస్తుండడంతో గొడవ పడుతున్న నాయకులు, అక్కడున్న లీడర్లు అంతా సైలెంటయ్యారు. ఇప్పటికే ఇందిరమ్మ కమిటీలతో కాంగ్రెస్‌లో ఉన్న వర్గ పోరు రచ్చకెక్కగా తాజా సంఘటనతో కాంగ్రెస్లో విభేదాలు ఏ స్థాయిలో ఉన్నాయో బహిర్గతమైంది.

సోషలిస్టు సమాజాన్ని స్థాపించడమే అమరవీరులకిచ్చే నివాళి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సోషలిస్టు సమాజాన్ని స్థాపించటమే అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళులని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోగినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. అమరవీరుల వారోత్సవాల భాగంగా గురువారం ఆర్డీవో కార్యాలయం నుండి వర్తక సంఘం వరకు ర్యాలీ నిర్వహించారు డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య జెండా ఎగరవేసి మౌనం పాటించారు అనంతరం గోకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక కర్షక దళిత వర్గాలకు ఎం ఎల్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు భూస్వామి వర్గాలకు పాలకులు తొత్తులుగా ఉంటూ పేదల సమస్యలను పట్టించుకోవటం లేదని విమర్శించారు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు అమరవీరులైన తరిమెల నాగిరెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు చంద్ర పుల్లయ్య జంపాల ప్రసాద్ మారోజు వీరన్న యానాల మల్లారెడ్డి త్యాగాలు మరువలేని అన్నారు ఈ కార్యక్రమంలో పిఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు రేణుక కారింగుల వెంకన్న ఎర్ర అఖిల్ సయ్యద్ హుస్సేన్ అంబటి బిక్షం కర్ణ సాగర్ లక్ష్మీ పావని మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-కోదాడటౌన్

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం కావొస్తున్నా.. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఐదు డిఏలు ఇవ్వాల్సి ఉండగా ఒక డిఏ మంజూరు చేసి అది కూడా 17 వాయిదాలలో ఇస్తాననడం చాలా బాధాకరం అన్నారు. నగదు రహిత వైద్య సేవలు అందించడంతోపాటు కమ్యూటేషన్ పెన్షన్ 135 నెలలకు తగ్గించాలనే రెండు ప్రధాన సమస్యలపై రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రభుత్వంపై పోరాడేందుకు పెన్షనర్లు సిద్ధంగా ఉండాలన్నారు. ఒకటో తారీకు పెన్షన్ ఇవ్వడం తప్ప ప్రభుత్వం తమ ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శరత్ బాబు,ఖమ్మం జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, సుబ్బయ్య,కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు,రఘు వరప్రసాద్, హమీద్ ఖాన్, పొట్ట జగన్మోహన్ రావు,విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ జహంగీర్ కుమార్తె సానియా తొలి ప్రయత్నంలోనే నీట్ ఎంట్రన్స్‌లో అర్హత సాధించి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన సానియాకు చదవడానికి పేదరికం అడ్డు రావడంతో హంస ఫౌండేషన్ ద్వారా రిటైర్డ్ టీచర్, హంస ఫౌండేషన్ చైర్మన్, సంఘ సేవకురాలు చెరుకు లక్ష్మి, డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ పదివేల రూపాయలు సమకూర్చగా హంస ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ చాంద్ గురువారం సానియాకు అందజేశారు. ఈ సందర్భంగా సానియాను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూనూరు శ్రీనివాస్ గౌడ్, ఎండి లతీఫ్, ఎండి ఎజాస్, బొడ్డుపల్లి రాజు, కందుల నరసింహ, ఎండి జానీ పాషా, మల్లం సైదులు గౌడ్, మాంద్ర రామచంద్రం, కూనూరు అంజన్ కుమార్, సర్ద కృష్ణ, నోముల శేఖర్ గౌడ్, ఎగే మల్లయ్య తదితరులున్నారు.

'సీఎం వలిగొండ ప్రజల గోస వినండి'

నవతెలంగాణ-వలిగొండ

మండల పరిధిలోని సంగెం గ్రామానికి మూసీ కాలువ వెంట పాదయాత్ర చేయడానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి మండల ప్రజల గోస విని తగిన నిధులు కేటాయించి సమస్యల పరిష్కారాన్ని చూపాలని సీపీఐ(ఎం) మండల కమిటీ బహిరంగ విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా పలు సమస్యలను ప్రస్తావించారు. మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం వెంటనే పూనుకోని కార్యాచరణ ప్రకటించాలని మూసీ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్ గా గుర్తించి నిధులు కేటాయించాలని, భీమలింగం కత్వ వద్ద మరియు ఆసిఫ్ నగర్ కాలువ నెమలి కాల్వ వద్ద ఎస్టీపీ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని, బీమలింగం, పొద్దుటూరు మూసీ వంతనలపై,హై లెవల్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని, ధర్మారెడ్డి పల్లి కాలువకు ధ్వంసమైన బ్రిడ్జిలను, కల్వర్టులను, తూముల మరమ్మతుల కోసంనిధులు కేటాయించాలని తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి ఉన్నారు.

జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బిక్షంను సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్

నవతెలంగాణ - చండూరు



పేద మధ్యతరగతి విద్యార్థుల మధ్యాహ్నం భోజనం బిల్లులు తన అకౌంట్ లో వేసుకుంటూ విద్యార్థుల కడుపు కొడుతున్న చండూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్ల బిక్షంను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఎదుట విద్యార్థులతో కలిసి ఖాళీ అన్నం ప్లేట్లతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన అందించాలని దృఢ సంకల్పంతో విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించాలని చూస్తుంటే విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పేద మధ్యతరగతి విద్యార్థుల పొట్ట కొట్టి మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించకుండా పిల్లలతోటి అన్నం వడ్డించడం చేస్తున్న అతనిపై తగిన విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలోమధ్యాహ్న భోజన కార్మికుల మహిళలను ఇబ్బందులకు గురిచేయడమే కాక పాఠశాలలో విద్యార్థులు తినే మధ్యాహ్న భోజనం సంబంధించిన కూరగాయలు సరుకులు ఇతర వస్తువులు స్వయంగా తానే తీసుకొచ్చి ఇచ్చి మధ్యాహ్న భోజన కార్మికులకు వచ్చే బిల్లులను మొత్తం వంట మనుషుల అకౌంట్లో వేయాల్సింది పోయి స్వయంగా తనే అకౌంట్లోనే వేయించుకుంటూ మధ్యాహ్న భోజన కార్మికుల కడుపు కొడుతున్నాడన్నారు. పాఠశాలలో హాజరురైన విద్యార్థుల సంఖ్యకు మధ్యాహ్నం భోజనం బిల్లులకు చాలా వ్యత్యాసం ఉంటుందని తక్షణమే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్పందన,ప్రణవి, నవదీప్ , కిరణ్, మున్నా,జోసెఫ్,వంశి పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

- సేకరించిన కుటుంబ వివరాలు గోప్యంగా ఉంటాయిలి
- సర్వేను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని 5 వార్డు, గూడూరు గ్రామంలో సమగ్ర ప్రక్రియ సర్వేనును కలెక్టర్ పరిశీలించారు. ఇంటికి సర్వే స్టిక్కర్ అతికించిన తదుపరి సర్వే నిర్వహిస్తున్న తీరు, ప్రాధాన్యతను కుటుంబ యజమానికి కలెక్టర్ తెలియజేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల తదితర వివరాలను సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించనున్నట్లు తెలిపారు. ఇంటింటి సర్వే లో సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు వరకు ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలో కుటుంబ యజమాని పేరుతో జాబితాలను తయారు చేసి ఆ ఇంటికి స్టిక్కర్ ను అతికిస్తారని తెలిపారు. ఈ నెల 6న జిల్లా వ్యాప్తంగా 27 శాతం ఇంటింటికి సర్వే పూర్తయిందని, ఈనెల 8 వ తేదీ నాటికి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న 9 లక్షల 2 వేల గృహాల సర్వే 100 శాతం పూర్తవుతుందన్నారు. ఈ నెల 9 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టనున్నట్లు తెలిపారు. సర్వే వివరాలను తెలిపేందుకు కుటుంబ సభ్యులందరూ ఆధార్ కార్డులు, భూమి పాస్ పుస్తకాలు, రేషన్ కార్డులను ప్రజలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి, మున్సిపల్ కమిషనర్ ఎం.డి యూసుఫ్, తహసిల్దార్ హరిబాబు, ఆర్ఐలు సత్యనారాయణ ,రామకృష్ణ, తదితరులున్నారు.

IN THE COURT OF THE HON'BLE FIRST ADDL., JUNIOR CIVIL JUDGE AT NALGONDA
O.S. No: 533 OF 2023

Between:
Saidula Venkanna & Others. .....Plaintiffs.
AND
Saidula Pichamma & Others. .....Defendants

TO
Whom so ever concerned

The above named plaintiffs filed the above suit for the relief of declaration of deed of adoption Dt.16-09-2022 is vaild and legal and for consequential relief of declaration of that the plaintiffs No.1&2 are the adoptive parents of the minor Saidula Dhanush

The abovematter stands posted to 09/12/2024 for appearance and filing of counter.

If any body has got any objection to declare the adoption deed 16/09/2022 is valid and declaring the plaintiffs No.1&2 are the adoptive parents of the minor Saidula Dhanush, they may be appear before the Hon'ble Court on 09/12/2024 at 10:30 A.M. either in person or through pleader along with all required documents, otherwise the matter will be decided accordingly.

Plade: Nalgonda
Dt. 07/11/2024

BODDU GIRINATH
Advocate, Nalgonda

మిర్యాలగూడలో బహిరంగ సభ జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-మునుగోడు

డిసెంబర్ 2,3,4, తేదీలో మిర్యాలగూడలో జరిగే 20వ సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద మిర్యాలగూడలో జరిగే మహాసభ సభ కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దీవాలి తీయించాయన్నారు. గత ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అంబానీ ఆదానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుందని విమర్శించారు.నల్గొండ జిల్లాను సస్యశ్యామల చేసే శ్రీశైలం సొరంగం మార్గం, డిండి ఎత్తిపోతల పథకాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖలో వివిధ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగ జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మిర్యాల భరత్,మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, చండూరు మండల కార్యదర్శి జెర్రి పోతుల ధనంజయ, మునుగోడు మండల సహాయ కార్యదర్శివరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను, యాట యాదయ్య,పగిల్ల మధు, రాజయ్య , డి వై ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను సమీక్షించిన సీఈవో



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం చిన్న కొండూర్ గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి శోభారాణి ఆకస్మికంగా తనికి నిర్వహించారు. మండలంలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేపై చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో సర్వే కార్యక్రమాలపై సమీక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్సాకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పెళ్లిపాకల ప్రాజెక్టులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో మత్స్యకారులకు నాణ్యత లేనటువంటి చేప పిల్లలను పంపిణీ చేసిందని దీంతో దిగుబడి రాక మత్స్యకారులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యతతో కూడినటువంటి చేప పిల్లలను మత్స్యశాఖ సొసైటీ కి అందజేస్తుందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం ప్రాజెక్టులలో చెరువులలో మత్స్యకరులకు 66 లక్షల చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని అన్నారు. నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ అయినటువంటి పెద్దమునిగల్, పెండ్లిపాకుల, వంటి రిజర్వాయర్లు 13 లక్షల పైగా చేప పిల్లలను పోయడం జరిగిందన్నారు.అతి త్వరలోనే పెండ్లిపాకల ప్రాజెక్ట్ విస్తీర్ణ నిర్మాణాన్ని కొత్త టెండర్లు పిలిచి 640 కోట్లతో టెండర్ వేసి ఒకటి పాయింట్ ఫైవ్ నుంచి 2. 2 విస్తీర్ణం పెంపు పనులను పూర్తి చేస్తామని అదేవిధంగా నక్కల గండి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను సైతం రెండు సంవత్సరాలలో పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాత్స పారిశ్రామిక అధికారి చరిత, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాయిని మాధవరెడ్డి, రైతు సహకార సంఘం చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, మచ్చ పారిశ్రామిక సంఘం చైర్మెన్ సక్రు నాయక్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు మధు నాయక్, లక్కీ దాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

త్రిఫ్ట్, నూలుపై సబ్సిడీ పథకాలను పున: ప్రారంభించాలి



నవతెలంగాణ-భువనగిరి

చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగ పడుతున్న త్రిఫ్ట్, నూలుపై సబ్సిడీ పథకాలను ప్రభుత్వం వెంటనే పునర్ ప్రారంభించాలని, వృత్తి దారుల జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్లో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మికులు రోజువారి కూలిపనిలో పొదుపు చేసి, కార్మికుడు రూ.1200 లు, అనుబంధ కార్మికులు రూ.800 చొప్పున ప్రతి నెల ఆర్డీ 1 బ్యాంక్ ఖాతలో జమచేస్తే, ప్రభుత్వం ఆర్డీ2లో రెండింతలు రూ4000 చొప్పున జమచేసి, మూడు సంవత్సరాలకు తీసుకునే విధంగా గత ప్రభుత్వం త్రిఫ్ట్ పథకం ప్రవేశపెట్టిందన్నారు. అది కరోనా కష్టకాలంలో చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగ పడిందని తెలిపారు. ఆగస్టు నెలలో ముగిసిన ఈ త్రిఫ్ట్ పతకాన్ని మళ్ళీ పునర్ ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, గంజి రామచంద్రం, బోడ ఆ ం జ నే య ు ు లు పాల్గొన్నారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంటి వివరాలు నమోదు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన ఇంటికి సర్వే నిమిత్తం వచ్చిన ఎన్యుమరేటర్ కు వివరాలను తెలియజేశారు. ఎన్యుమరేటర్ ఆయేషా హమీరా జిల్లా కలెక్టర్ ఇంటి నెంబర్,ఇంటి యజమాని, తదితర వివరాలను అడిగి తెలుసుకొని ఇంటికి అతికించే స్టిక్కర్ పై నమోదు చేశారు. వార్డు కోడ్,బ్లాక్ తదితర కోడ్ నెంబర్లు నమోదు చేసుకోన్న ఆనంతరం పూర్తి వివరాలను ఎప్పుడు సేకరిస్తారని జిల్లా కలెక్టర్ ఎన్యుమరేటర్ ను ప్రశ్నించగా, 9వ తేదీ నుండి మరో సారి ఇండ్లను సందర్శించి పూర్తి వివరాలను సేకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి ఎన్యుమరేటర్ తో ఉన్న స్టిక్కర్, మ్యాప్,ఐ డి కార్డ్,ఇతర ఫారం లను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నివాస గృహం గోడకు స్టిక్కర్ ను అతికించారు . ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్,సూపర్వైజర్ రోహిత్ ఉన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా సైదులు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

సీపీఐ(ఎం) చౌటుప్పల్ మండల నూతన కార్యదర్శిగా తిరిగి రెండోసారి గంగాదేవి సైదులు బుధవారం జరిగిన 8వ మండల మహాసభలో ఎన్నికయ్యారు. చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామానికి చెందిన గంగాదేవి సైదులు ముదిరాజ్ కులానికి చెందినవారు. చిన్నతనం నుంచే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడై సీపీఐ(ఎం)లో సభ్యత్వాన్ని తీసుకున్నారు. అంతకుముందు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సంఘాలలో విద్యార్థుల సమస్యలపై సైదులు ఎన్నో కార్యక్రమాలు చేశారు. 2021 చౌటుప్పల్ మండలం దండ మల్కాపురం గ్రామంలో నిర్వహించిన 7వ మహాసభలో మొదటిసారిగా మండల కార్యదర్శిగా ఎన్నికై మళ్లీ రెండోసారిగా నూతన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంగాదేవి సైదులు మాట్లాడుతూ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపు కోసం 8వ మండల మహాసభ నుంచే ప్రతి గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ జెండాను తీసుకెళ్తానని ఆయన చెప్పారు. పార్టీ కార్యక్రమాల కోసం నా సొంత ఖర్చులతో పార్టీ ఉద్యమాల కోసం ఖర్చు చేస్తున్నానని, నిరంతరం మండల కేంద్రంలో ఉంటూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పార్టీ కోసం పని చేస్తున్నారని గంగాదేవి సైదులు పేర్కొన్నారు

'మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిసలు కావొద్దు'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు విద్యార్థులు యువత బానిస కావద్దని, ఆలేరు ఎస్‌హెచ్‌ఓ, ఎస్ఐ, రజనీకర్ చెప్పారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన సమావేశం నిర్వహించారు. మైనర్లు రోడ్లపై వాహనాలు నడపవద్దని సూచించారు. కటింగ్ ఇతర వేషాధారణ విషయాలలో క్రమశిక్షణ తో కలిగిన నడవడిక ఉండాలన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో, ఎస్ ఐ రజనీకార్ ని, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి మంజుల, ఉపాధ్యాయులు ఆర్ సత్యనారాయణ రెడ్డి, హేమలత, పి రంగయ్య, డి వెంకటేష్, సైదులు, పరమేశ్వర్, నరేంద్ర స్వామి, జ్ఞాన ప్రసూన,రాధిక, రోహిణి, మల్లేశం, స్వర్ణలత, మెగరాజు, శ్రీధర్, శంకరయ్య, సత్యనారాయణ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేరు మార్పిడి

నేను అనగా వేశాల హేమలత అలియాస్ మహేశ్వరం మాధూరి భర్త సుధాకర్ తండ్రి వేశాల నర్సయ్య, వయస్సు: 48 సం. వృత్తి: గృహిణి, నివాసం : ఇం.నె. 1-79/1, చల్లూరు గ్రామం, రాజాపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా గా పేరు మార్పు గురించి. కావునా వేశాల హేమలత అలియాస్ మహేశ్వరం మాధురి భర్త సుధాకర్, తండ్రి వేశాల నర్సయ్యగా పేరు మార్పు గురించి. దీనిపై ఎవరికైన అభ్యంతరాలు ఉంటే తెలుపగలరు.

కౌన్సిలర్ శ్రీవాణి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ 35వవార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకొని ప్రణాళిక బోర్డు మాజీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ శ్రీ వాణిలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల ఆదర్శ రైతుల సంఘం అధ్యక్షులు మొలుగు లక్ష్మయ్య నాయకులు రమేష్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that is proposing to mortgage her owned schedule mentioned property of **Smt.Shaik Jani Begum W/o: Babu, R/o: H.No. 1-95/A, Srinivasa Theater Bazar, Huzurnagar, Huzurnagar Revenue Mandal, Suryapet District** in favour of Shriram Finance Ltd., Huzurnagar Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim/charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

All that S.No.223/^A, 223/^A1, 223/^B3, and plot No.6 admeasuring 100 Sq. Yards (Out 277.77 Sq. Yards) equalent 83.61 Sq. Mts. Situated at inside Block No.1, Nagaiah Gudi Area, Huzurnagar Municipality and Revenue Limits, Huzurnagar Revenue Mandal, Suryapet District is bounded as under :-

NORTH : Plot No.1 Vacant land.
South : Plot No.6 Mingumla Narra Kalytani (Vendor) vacant land.
EAST : 24 feet Municipality Road.
WEST: Shaganti @ Chaganti Kotaiah, Laxmamma,Mangamma Lands.

Y.CHANDRA SEKHAR REDDY
ADVOCATE

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No.194 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryala guda, Rep.by its Foreman / Branch Manager .. Disputant
AND
N.Suresh & others ...Opponents.

To,
Opp.No.02. Mrs.Pajjuru Kavitha W/o Laxmi Narayana, Age:46 years, Occ:Staff Nurse, T.V.V.P. Community Health Centre, Kodad, r/o H.No.1-1-191/4, near Saras wathi School, J.J.Nagar, Suryapet town and district.
Opp.No.03. Mr.Kasparaju Laxmi Narayana S/o Veerabhadram, Age:49 years, Occ:Lab Technician Grade-I, Primary Health Centre, Arvapally, R/o H.No.1-1-191/4, near Saraswathi School, J.J.Nagar, Suryapet town and district..
Opp/No.06. Mr.Pagadala Saidi Reddy S/o Pulla Reddy, Age:37 years, Occ:Property Holder, R/o New House, Sy.No.759, Plot. No.101, S.V.Engineering College area, Suryapet town and district.

Whereas the above named disputant filed the above dispute for Rs.18,53,596-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts,1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 27-11-2024 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

" By order of the Dy.Registrar of Chits/Arbitrator"
Sd/-
Dy.Registrar of Chits/ Arbitrator Nalgonda.
District Registrar Office
Muncipal Complex, Nalgonda.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు హుజూర్‌నగర్
O.S.NO. 193 OF 2024

మధ్యన:
కందురు@ సరికొండ మాధవీలత భర్త లేట్ రామారావు, వయస్సు: 43సం. వృత్తి: గృహిణి, గ్రామం మరియు మండలం నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా. ... వాది
మరియు
ఎవరు సంబంధీకులైతే వారు. ...ప్రతివాదులు

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా.. వాది అయిన కందురు @ సరికొండ మాధవీలత భర్త రామారావు, అనారోగ్యంతో హైదరాబాద్‌లోని యశోద హాస్పటల్(మలక్‌పేట)లో చికిత్స పొందతూ తేదీ: 20-10-2023న మరణించినాడని సదరు సరికొండ రామారావుకు ఏకైక వారసురాలను తానే అని మాధవీలత పై కోర్టు నందు దావా వేసియున్నారు. సదరు దావా తేదీ : 28-11-2024న ఉదయం. 10-30 గం.లకు పై కోర్టు నందు ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్నను సరి అయిన ఆధారములతో స్వయముగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు కాగలరని, లేని పక్షంలో వాదికి అనుకూలముగా ఆర్డరు ఇవ్వగలరని ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయనైనది.

(కోర్టు వారి అనుమతితో)

కుక్కడపు సైదులు,
వాది తరపు న్యాయవాది,
హుజూర్‌నగర్,
సెల్ : 9848638418.

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 335 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryala guda, Rep.by its Foreman / Branch Manager ...Disputant
AND
D.Narasimha & others ...Opponents.

To,
Oppo.No.01.Mr.Devulapalli Narasimha S/o Mahankalaiah, Age:46 years, Occ:Prop: Laxmi Narsimha Swamy Transport, Bypass road, Miryalguda, R/o H.No.7-308, Chaitanya Nagar, Miryalaguda of Nalgonda District.
Oppo.No.02. Mr.Devula palli Venkateswarlu S/o Mahankalaiah, Age:42 years, Occ:Prop: Venugoapla Filling Station, Settipalem, R/o Flat.No.403, Sai Balaji Residency, Ragavendra Colony, Miryalaguda of Nalgonda District.
Oppo.No.03.Mr.Chilla Adi narayana S/o Veeraiah, Age:35 years, Occ:Manager, Shreeram Agencies, NLG road, Miryalguda, R/o H.No.7-729/1, Chaitanya Nagar, Miryalaguda of Nalgonda distrcit.
Oppo.No.04.Mr.Chidurala Srinivas S/o Mondaiah, Age:52 years, Occ:Partner, Himalaya Pharmacy, Islam pura, Miryala guda R/o H.No.1-9-NA0004, Nagarjuna Nagar, Miryalaguda of Nalgonda District.
Oppo.No.05.Mr.Devulapalli Mahankali S/o Venkatapathi, Age:72 years, Occ: Property Holder, R/o H.No.7-308, Chaitanya Nagar, Miryalaguda of Nalgonda District.
Oppo.No.06.Mrs.Chidurala Sunitha W/o Ch.Srinivas Age; 48 yeas, Occ:Joint Property Holder, R/o H.No.1-9-NA0004, Nagar juna Nagar, Miryalaguda of Nalgonda District.

Whereas the above named disputant filed the above dispute for Rs.14,39,360,-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts,1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 27-11-2024 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

" By order of the Dy.Registrar of Chits/Arbitrator"
Sd/-
Dy.Registrar of Chits/ Arbitrator Nalgonda.
District Registrar Office
Muncipal Complex, Nalgonda.

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 334 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryala guda, Rep.by its Foreman / Branch Manager .. Disputant
AND
K.Ramakrishna & others ...Opponents.

To,
Opp.No 01. Mr.Kamisetti Rama Krishna S/o Naraiah, Age:39 years, Occ:Reporter, Raj News, Miryalaguda, R/o H.No.28-649/37, Sunder Nagar, Miryala guda of Nalgonda District..
Oppo.No.O2. Mrs.Boddupalli Hymavathi @Neelima W/o B.Laxmi Narayana, Age:42 years, Occ:Jr.Asst.O/o ZPHS, Mukunda puram (v) Nidamanoor (m), R/o H.No.8/28-29, Kanaka Durga Colony, Damaracherla (V and M) of Nalgonda District.
Oppo.No.03.Mr.Kamisetti Naraiah @ Narayana S/o Ramulu, Age:66 years, Occ:Property Holder & Agriculture, R/o H.No. 28-649/37, Sunder Nagar, Miryala guda of Nalgonda Distrcit.
Oppo.No.04. Mr. Guvvala Rambabu S/o Laxmaiah, Age:36 years, Occ:TGT, Telangana Minority Residential School of Boys-I Halia, R/o H.No.1-177, Yadgarpally (v) Miryalaguda (M) of Nalgonda District.
Oppo.No.05. Mrs.Kunkunuri Haritha W/o Rama Krishna, Age:42 years, Occ:TGT, Telangana Minority Residential School of Boys, Hanuman Nagar, Kharmanghat, Hyderabad, R/o H.No.28-649/37, Sunder Nagar, Miryalaguda of Nalgonda District.
Oppo.No.06. Mr.Katnam Satyam S/o Buchaiah, Age:46 years, Occ:School Asst.,ZPHS, Mukun dapuram (v) Nidamanoor (m), R/o H.No.19-478, Reddy Colony, Miryalaguda of Nalgonda District.

Whereas the above named disputant filed the above dispute for Rs.2,82,836-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts,1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 27-11-2024 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

" By order of the Dy.Registrar of Chits/Arbitrator"
Sd/-
Dy.Registrar of Chits/ Arbitrator Nalgonda.
District Registrar Office
Muncipal Complex, Nalgonda.

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 333 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryala guda, Rep.by its Foreman / Branch Manager .. Disputant
AND
D.Laxmi Bhavani & others ...Opponents.

To,
Oppo.No.01. Mrs.Devulapalli Laxmi Bhavani W/o Narasimha, Age:40 years, Occ: Business, R/o H.No.7-308, Chaitanya Nagar, Miryalaguda of Nalgonda District.
Oppo.No.02. Mr.Devulapalli Narasimha S/o Mahankalaiah, Age:46 years, Occ:Prop: Laxmi Narsimha Swamy Transport, Bypass road, Miryalguda, R/o H.No.7-308, Chaitanya Nagar, Miryalaguda of Nalgonda District.
Oppo.No.03.Mr.Chidurala Srinivas S/o Mondaiah, Age:52 years, Occ:Partner, Himalaya Pharmacy, Islampura,Miryalaguda R/o H.No.1-19-NA0004, Nagarjuna Nagar, Miryalaguda of Nalgonda District.
Oppo.No.04.Mr.Devulapally Venkateswarlu S/o Mahankalaiah, Age:42 years, Occ:Prop: Venugopala Filling Station, Settipalem, R/o Flat.No.403, Sai Balaji Residency, Ragavendra Colony, Miryalaguda of Nalgonda District.
Oppo.No.05.Mr.Chilla Adinarayana S/o Veeraiah, Age:35 years, Occ:Manager, Shreeram Agencies, NLG road, Miryalguda, R/o H.No.7-729/1, Chaitanya Nagar, Miryalaguda of Nalgonda District.
Oppo.No.06.Mr.Devulapalli Mahankali S/o Venkatapathi, Age:72 years, Occ:Property Holder, R/o H.No.7-308, Chaitanya Nagar, Miryalaguda of Nalgonda District.
Oppo.No.07.Mrs.Chidurala Sunitha W/o Ch.Srinivas Age: 48 yeas, Occ:Joint Property Holder, R/oH.No.1-9-NA0004, Nagarjuna Nagar, Miryalaguda of Nalgonda District.

Whereas the above named disputant filed the above dispute for Rs.14,43,209,-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts,1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 27-11-2024 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

" By order of the Dy.Registrar of Chits/Arbitrator"
Sd/-
Dy.Registrar of Chits/ Arbitrator Nalgonda.
District Registrar Office
Muncipal Complex, Nalgonda.

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 332 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryala guda, Rep.by its Foreman / Branch Manager .. Disputant
AND
V.Venkata Durga Prasad & others ...Opponents.

To,
Oppo.No.01. Mr.Vandanapu Venkata Durga Prasad S/o Yadaiah, Age:45 years, Occ:Prop:Dreams Fashions, Sagar Road, Miryalaguda, R/o H.No.18-1887/1, Hanumanpet, Miryalaguda of Nalgonda District.
Oppo.No.02. Mr.Pandiri Ajay S/o Srinivas, Age:35 years, Occ:prop: Raw Mobiles, Municipal Complex, Miryalaguda, R/o H.No. 11-169/1, Seetharam puram, Miryalaguda of Nalgonda District.
Oppo.No.03. Mr.Veerapalli Anil Kumar S/o Saidaiah @ Saidulu, Age:39 years, Occ:Prop:Naga Sai Electricals & Technical Works, Miryalaguda, R/o H.No.28-1045/A2, Vidya Nagar, Miryalaguda of Nalgonda District.
Oppo.No.04. Mr.Sarikonda Preetham Raju S/o Rama Krishnam Raju, Age:35 years, Occ:Prop:Mallikarjuna Mobiles, Municipal Complex, Miryalaguda, R/o H.No.19-446, Reddy Colony, Miryalaguda of Nalgonda District.
Oppo.No.05.Mr.Kalikanaboina Kotaiah S/o Mallaiah, Age:36 years, Occ:PGTTS.Model School & Govt. Jr.College, Bothalapalem (v) Damaracherla (m) R/o New House, Green City Venture, Ravindra Nagar, Miryalaguda of Nalgonda District.

Whereas the above named disputant filed the above dispute for Rs.1,96,527-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts,1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 27-11-2024 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

" By order of the Dy.Registrar of Chits/Arbitrator"
Sd/-
Dy.Registrar of Chits/ Arbitrator Nalgonda.
District Registrar Office
Muncipal Complex, Nalgonda.

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 195 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryala guda, Rep.by its Foreman / Branch Manager .. Disputant
AND
A.Amarnath & others ...Opponents.

To,
02. Mr.Pasham Shanker Reddy S/o Damodar Reddy, Age:44 years, Occ:Prop:Geetha Enterprises, Kodad, R/o H.No.11-149/1/2, Azad Nagar, Kodad town and Suryapet District.
03. Mr.Kinnera Venkatesh S/o Yellaiah, Age:45 years,Occ:Prop: Sai Teja Enterprises, Vijaya Krishna Complex, Devarakonda, Nalgonda District.

Whereas the above named disputant filed the above dispute for Rs.27,40,860-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts,1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 27-11-2024 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

" By order of the Dy.Registrar of Chits/Arbitrator"
Sd/-
Dy.Registrar of Chits/ Arbitrator Nalgonda.
District Registrar Office
Muncipal Complex, Nalgonda.

9న ఎంజీయూ పరిపాలన భవనం, మహిళ వసతి గృహాల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించబోవు పరిపాలన భవనం, అంతర్గత సీసీ రోడ్లు, మహిళల వసతి గృహాన్ని రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా 9న భూమి పూజ , శంకుస్థాపన జరపనున్నట్టు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. గురువారం వారు మీడియాతో మట్లాడుతూ కార్యక్రమానికి అధ్యక్షులుగా స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం, విశిష్ట అతిథులుగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్, చామల కిరణ్ కుమార్ రెడ్డి శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరుకానున్నట్లు చెప్పారు.

సీఎం పాదయాత్రను జయప్రదం చేయాలి

జిల్లా ఉపాధ్యక్షులు అన్నబోయిన సుధాకర్

నవతెలంగాణ- శాలిగౌరారం



సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రిభువనగిరి వలిగొండ నుంచి మూసీ నది వెంట చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నబోయిన సుధాకర్ కోరారు. గురువారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ఉంటే,గత పాలకులు అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వలిగొండ మండలంలోని సంగెం గ్రామం నుంచి బీబీ నగర్ వరకు 6 కిలోమీటర్లు మూసీ పరివాహక ప్రాంతంలో పాదయాత్ర చేయనున్నట్టు తెలిపారు. పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాల్ మార్కెట్ వర్తక వ్యాపారస్తుల అధ్యక్షునిగా రవీందర్ గౌడ్

నవతెలంగాణ-చింతపల్లి



మండలంలోని వెంకటేశ్వర నగర్ మాల్ లోని కూరగాయల మార్కెట్ వర్తక వ్యాపారస్తుల అధ్యక్షునిగా గురువారం సాయి రెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కేశగోని రవీందర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ మార్కెట్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన వర్తక వ్యాపారుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.అనంతరం వర్తక వ్యాపారస్తులు శాలువాలతో సన్మానించారు.సన్మానించిన వారిలో మాల్ మార్కెట్ మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు రామిడి నాగేష్, వెంకట్ రెడ్డి, రామిడి యాదిరెడ్డి, పంగనూరి శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, (రాజు),మల్లేష్, బొజ్జ విజేందర్ రెడ్డి, నరసింహ, దర్శన్, తదితరులు ఉన్నారు.

పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించిన ఎస్ఆర్ఎం విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలోని ఎస్ఆర్ఎం పాఠశాల క్లాస్ 1 విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హెడ్ పోస్టుమాస్టర్ సునీల్ పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు అందించే సేవలను విద్యార్థులకు వివరించారు. రిజిస్టర్డ్ పోస్ట్, మనీ ఆర్డర్, స్పీడ్ పోస్ట్ స్టాంపుల ఉపయోగాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్తరాలను రాసి స్టాంపులు అంటించి పోస్ట్ ఆఫీసులో వేశారు. కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ ఇటువంటి సందర్శనలు, పర్యటనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

సోషలిస్టు సమాజాన్ని స్థాపించటమే అమరవీరులకిచ్చే నివాళి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సోషలిస్టు సమాజాన్ని స్థాపించటమే అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళులని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోగినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. అమరవీరుల వారోత్సవాల భాగంగా గురువారం ఆర్డీవో కార్యాలయం నుండి వర్ధక సంఘం వరకు ర్యాలీ నర్వహించారు డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య జెండా ఎగరవేసి మౌనం పాటించారు అనంతరం గోకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక కర్షక దళిత వర్గాలకు ఎం ఎల్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు భూస్వామి వర్గాలకు పాలకులు తొత్తులుగా ఉంటూ పేదల సమస్యలను పట్టించుకోవటం లేదని విమర్శించారు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు అమరవీరులైన తరిమెల నాగిరెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు చంద్ర పుల్లయ్య జంపాల ప్రసాద్ మారోజు వీరన్న యానాల మల్లారెడ్డి త్యాగాలు మరువలేని అన్నారు ఈ కార్యక్రమంలో పిఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు రేణుక కారింగుల వెంకన్న ఎర్ర అఖిల్ సయ్యద్ హుస్సేన్ అంబటి బిక్షం కర్ణ సాగర్ లక్ష్మీ పావని మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరిగా గోవిందరావు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరిగా మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండమీది గోవిందరావును నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పాడి గణపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ అతి పేదరికంలో జన్మించి, ఉన్నత చదువులు చదివి, సమాజంలో ఉన్నతంగా ఉండాలని తన ఆలోచన విధానంతో వ్యాపారవేత్తగా గోవిందరావు ఎదిగారని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి ఏ ఆపద వచ్చినా ముందుండి ఆదుకునే గోవిందరావుకు రాష్ట్ర పదవి దక్కడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఆయనకు గ్రామం తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

సాగర్ మెయిన్ పవర్ హౌస్‌లో ఆగిన విద్యుత్ ఉత్పత్తి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ జెన్కో పరిధిలోని ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో గురువారం ఉదయం నుండి విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. ఇటీవల కృష్ణా నది యాజమాన్య బోర్డు సాగర్ జలాశయంలోని నీటిని సాగు, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా రెండు తెలుగు రాష్ట్రాలకు రెండో పంటకు సైతం నీరు అందేలా నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించడంతో సాగర్లోని ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో విద్యుత్పత్తిని నిలిపివేసినట్టు తెలుస్తుంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను విద్యుత్పత్తిలో ఇచ్చిన టార్గెట్‌ను మూడు నెలల లోపే సాధించిన విషయం తెలిసిందే. ఎడమ కాలువ పరిధిలోని జల విద్యుత్ కేంద్రంలో కూడా ఈ ఆర్థిక సంవత్సరంలో 69.72 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని టార్గెట్‌గా ఇవ్వగా రెండు రోజుల క్రితమే ఇచ్చిన టార్గెట్‌ని సాధించారు. కృష్ణా రివర్‌బోర్డు సూచనల మేరకు గురువారం రోజంతా కూడా ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఉత్పత్తిని నిలిపివేశారు. ఈ విషయంలో సాగర్ జెన్కో సీఈ మంగేష్ కుమారును వివరణ కోరగా కృష్ణానది యాజమాన్య బోర్డు సూచనల మేరకు నాగార్జునసాగర్‌లోని ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఉత్పత్తిని గురువారం తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు. పవర్ లోడ్ డిస్పాచ్ విభాగం నుండి ఉత్తర్వులు వస్తే పీక్ అవర్స్‌లో ఉత్పత్తిని చేపడతామని తెలిపారు. ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఉన్నటువంటి రివర్స్ బుల్ టర్బడస్ ద్వారా పీక్ అవర్స్ లో జలాశయంలోకి నీటిని పంపింగ్ చేసి అనంతరం విద్యుత్ పత్తి చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జెన్కో ఉన్నత స్థాయి అధికారుల ఉత్తర్వుల మేరకు విద్యుత్ ఉత్పత్తి నిలుపుదల కొనసాగుతుందని తెలిపారు.

అవినీతి చైర్మెన్‌ను తొలగించాలని డైరెక్టర్లు రాజీనామా !

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని సర్వారం సింగిల్ విండో చైర్మెన్ వీరం రెడ్డి శబిరెడ్డిని పదవి నుంచి తొలగించాలంటూ సంఘం డైరెక్టర్లు రాజీనామా చేశారని సంఘం ఉపాధ్యక్షులు గుమ్మడెల్లి కృష్ణకుమారితో ఆరుగురు డైరెక్టర్లు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ సర్వారం సహకార సంఘాన్ని చైర్మెన్ శంబిరెడ్డి అవినీతిమయం చేశాడని ఆరోపించారు. గతంలో జరిగిన ధాన్యం కొనుగోలు విషయంలో 77 వేల బస్తాల కుంభకోణం చేశారని ఆరోపించారు. రైతులకు ఎంతో అవసరమైన ఎరువుల పంపిణీ విషయంలో నిర్లక్ష్యం వహించారని ఇప్పటికి గోదాంలో నాలుగు సంవత్సరాల క్రితం వచ్చిన 500 మందు కట్టల బస్తాలు మగ్గుతున్నాయని తెలిపారు. సర్వారంలో గోదాం నిర్మించిన విషయంలో పది లక్షల అవినీతికి పాల్పడ్డారని చైర్మెన్‌తో పాటు మరో డైరెక్టర్ తో కలిసి మిగిలిన వారికి తెలియకుండా ఈ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. సొసైటీ కార్యాలయాన్ని నిర్మించకుండానే ఆ పేరుతో రైతులకు సంబంధించిన సొమ్మును రెండు లక్షల రూపాయలు డ్రాచేశారని ఆరోపించారు. అవినీతి చైర్మన్‌ని తొలగించి సంఘాన్ని కాపాడాలని ఉద్దేశంతో ఏడుగురు డైరెక్టర్లు రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డట్టు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం వైస్ చైర్మెన్ గుమ్మడల్లి కృష్ణకుమారితోపాటు డైరెక్టర్లు పెండెం ముత్యాలు, మూలగుండ్ల సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎల్లయ్య, చంద్రారెడ్డి, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.



చైర్మెన్ వివరణ : సర్వారం సహకార సంఘం చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి మాట్లాడుతూ సంఘంలోని కొంతమంది డైరెక్టర్లు తనపై చేసిన అవినీతి ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. ఏడాది క్రితం ఇదే ఆరోపణలు చేసి అవిశ్వాసం పెట్టగా వీగిపోయిందని మళ్లీ ఇప్పుడు మరోసారి అవిశ్వాసం పెట్టగా అది కూడా వీగిపోవడంతో ఏం చేయాలో తెలియక గతంలోని ఆరోపణలనే మళ్లీ చేస్తున్నారని వివరించారు. ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి అవినీతికి పాల్పడిన అప్పటి సీఈవో పరశురామును సస్పెండ్ చేయడం కూడా జరిగిందని తెలిపారు. చైర్మన్ కానీ డైరెక్టర్ గాని ఎలాంటి అవినీతికి పాల్పడలేదని సంబంధిత అధికారులు విచారణలో నిగ్గు తేల్చారని తెలిపారు. ఉన్న మూడు నెలల కోసం కుట్రలు కుతంత్రాలు రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు.

యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి పనులుచేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం

నవతెలంగాణ-హుజూర్ నగర్ టౌన్



పట్టణం నుండి గోవిందపురం వెళ్లే ప్రధాన రహదారిలో నిర్మిస్తున్న నూతన బ్రిడ్జిని నాణ్యతతో కూడిన నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. గురువారం స్థానికంగా బ్రిడ్జి నిర్మాణ పనులను ఆ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవిందాపురం నుండి పట్టణంలోకి రావాలంటే బైపాస్ రోడ్డులో మాత్రమే రావాలని సమయం దూరాన్ని దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టర్లు త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల మురళి, యోహాను, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, యల్క సోమయ్యగౌడ్, నరసింహారావు, అబ్రహం, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ రాష్ట్రవ్యాప్తంగ ఐకెపి ధాన్యం రవాణా, కాటన్ బేల్ల రవాణాకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులకు వివరించి మెమొరడం సమర్పించినట్లు లారీ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ హుజూర్నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోతి సంపత్ రెడ్డి తెలియజేశారు. ఐకెపి ధాన్యం రవాణా విషయంలో త్వరితగతిన లోడింగ్ అన్లోడింగ్ అయ్యే విధంగా చూడాలని కాలయాపన లేకుండా చూడాలని తెలియజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ లారీ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం పాల్గొన్నట్లు తెలిపారు.



పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య

నవతెలంగాణ-కోదాడటౌన్

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం కావొస్తున్నా.. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఐదు డిఏలు ఇవ్వాల్సి ఉండగా ఒక డిఏ మంజూరు చేసి అది కూడా 17 వాయిదాలలో ఇస్తాననడం చాలా బాధాకరం అన్నారు. నగదు రహిత వైద్య సేవలు అందించడంతోపాటు కమ్యూటేషన్ పెన్షన్ 135 నెలలకు తగ్గించాలనే రెండు ప్రధాన సమస్యలపై రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రభుత్వంపై పోరాడేందుకు పెన్షనర్లు సిద్ధంగా ఉండాలన్నారు. ఒకటో తారీకు పెన్షన్ ఇవ్వడం తప్ప ప్రభుత్వం తమ ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శరత్ బాబు,ఖమ్మం జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, సుబ్బయ్య,కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు,రఘు వరప్రసాద్, హమీద్ ఖాన్, పొట్ట జగన్మోహన్ రావు,విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని మెయిన్ రోడ్ విస్తరణలో భాగంగా రూ.9 కోట్లతో నిర్మించిన టవర్స్ నిర్మించినందుకుగాను భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో గల మెయిన్ రోడ్డు విస్తరణలో భాగంగా గత ప్రభుత్వములో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కృషితో సుమారు రూ. 9 కోట్లతో నిర్మించిన టవర్స్, తాతానగర్, ఓంకార్‌నగర్, పహాడీనగర్, బంజారాహిల్స్ కాలనీలలో ఇండ్ల పై నుంచి వెళ్తున్న 33 కేవీ లైన్ల వలన ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే కృషిచేసి డబ్బులను మంజూరు చేయించి టెండర్లు పిలిచి టవర్లు నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, బీఆర్ఎస్ నాయకులు నక్కల చిరంజీవి యాదవ్, తాడూరి బిక్షపతి, మాజీ మున్సిపల్ చైర్మెన్ అంజనేయులు, రసాల శేఖర్, అశోక్, గోపాల్, రఘునాథ్‌లు పాల్గొన్నారు.

టూర్ ప్లానర్ చంద్రారెడ్డికి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భారతదేశంతో పాటు నేపాల్ తీర్థయాత్రలకు వెళ్తున్న సాయి గూడెంకు చెందిన బేతి చంద్రసేనారెడ్డిని, ఆలేరు పట్టణానికి చెందిన బందెల సుభాష్ తన మిత్ర బృందంతో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా చంద్రసేనారెడ్డి ఎవరి నుండి ఏమీ ఆశించకుండా దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాలు చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను వివిధ ప్రాంతాల సంస్కృతి సాంప్రదాయాలను బౌగోళిక పరిస్థితులను అందరూ తెలుసుకునేలా ఆలేరు ప్రాంత యాత్రికులను తీసుకెళ్తూ, వస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో బేతి కృష్ణారెడ్డి, పసుపు నూరి వీరేశం,నంద గంగేష్, లక్ష్మీకాంత్ రెడ్డి,, చింతకింది మల్లేష్ ,కుండె గణేష్, మిట్టపల్లి శేఖర్, దసర నాయక్, ముసునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-బీబీనగర్

జాతీయ క్యాన్సర్ వ్యాధి అవగాహనా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులకు గురువారం వ్యాధిపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల సెక్రటరీ డాక్టర్ వర్షిణి విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధి రావడానికి కారణాలను, లక్షణాలను, నివారణల పై శిక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రముఖ అనకాలజిస్ట్ డాక్టర్. చిన్నబ్బాయి, డాక్టర్. డానియల్ జూమ్ మీటింగ్ ద్వారా క్యాన్సర్ వ్యాధి రకాల గురించి తెలియజేశారు, లంగ్స్, బ్రెస్ట్, నోటి ,గర్భాశయ, కడుపు, అన్నవాహి, లివర్ ,క్యాన్సర్ల గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ వ్యాధిని ముందస్తు నిర్ధారణ టెస్టులతో మొదటి దశలోనే గుర్తించి చికిత్స నిర్వహించినట్లయితే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నిరూప ,సహాయ ప్రిన్సిపల్ డాక్టర్ కే. శ్రీలత, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేలో కులం పేరు విశ్వబ్రాహ్మణ నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ- ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ

ఈనెల 6 నుండి 18 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణన ఎన్యుమరేషన్ విషయంలో కులం పేరు సమస్త విశ్వబ్రాహ్మణ జాతీయులు తమ కుటుంబ సభ్యుల వివరాలను దిగువ విశ్వ బ్రాహ్మణ అని తెలిపి దిగువ క్రమంలో తాము ఏ వృత్తి చేస్తే ఆ వృత్తులను తెలుపాలని జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షులు కృష్ణచారి అన్నారు. గురువారం విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడారు విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి పెందోట సోము మాట్లాడుతూ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘాల సూచనల మేరకు మన కులం పేరు విశ్వబ్రాహ్మణ తెలపాలని సూచించార విశ్వ బ్రాహ్మణ -కమ్మరం, విశ్వ బ్రాహ్మణ -వడ్రంగం, విశ్వ బ్రాహ్మణ -కంచరం, విశ్వ బ్రాహ్మణ -శిలాశిల్పి, విశ్వ బ్రాహ్మణ -స్వర్ణకార ఏ వృత్తి చేస్తే ఆ వృత్తులను తెలిపే విధంగా రాష్ట్ర సంఘాలు సూచించాయి తెలిపారుజిల్లాలో విశ్వబ్రాహ్మణ కుటుంబాలు కులగనలకు వచ్చిన ఎన్నిమరైటర్లకు విశ్వబ్రాహ్మణ కులం పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంస్థ అధ్యక్షులు దాసోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీపాద కృష్ణమాచారి ఆర్థిక కార్యదర్శి పర్వతం నరేంద్రబాబు సంఘటిత కార్యదర్శి దాసోజు యాదగిరి పరిచయ వేదిక కన్వీనర్ పగిడిమర్రి వెంకటాచారి కార్యవర్గ సభ్యులు భీష్మచారి ఉమా దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎల్ జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయండి

తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జిల్లా 2 వ మహాసభలను జయప్రదం చేయాలని తుంగతుర్తి బార్ అసోషియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని కోర్టు ఆవరణంలో ఐఏఎల్ జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. మహాసభలో కొత్త చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని న్యాయవాదులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎఎల్ జిల్లా గౌరవాధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు తోగటి మురళి, బార్ జనరల్ సెక్రెటరీ పర్వీన్,ఐఎఎల్ నాయకులు న్యాయవాదులు గుగులోతు రాజారాం, బానోత్ ప్రతాప్, నాగరాజు, ఓర్సు రాజు, బానోతు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టపీయూ జిల్లా సహాయ కార్యదర్శి మధు తల్లి మృతి

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు తల్లి దేశోజు వినోద అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి డేవిడ్ కుమార్, ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్యలు మృతదేహం పై పుష్పగోచ ఉంచి ఘన నివాళులర్పించారు మృతురాలికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు సంతాపం తెలిపిన వారిలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు పెద్దింటి రంగారెడ్డి, బొడ్డు శంకర్, పోలిపోయిన కిరణ్ కుమార్ వివిధ ప్రజాసంఘాల నాయకులు సామ నర్సిరెడ్డి, సుంకి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెడమర్తి భరత్, మణికుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

బాలలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలి

- **న్యాయ విజ్ఞాన సదస్సులో డిఎల్ఎస్ఎస్ సెక్రటరీ జడ్జి పీ శ్రీవాణి**

నవతెలంగాణ-పెన్ పహాడ్

నేటి సమాజంలో బాలలు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జడ్జ్ పి శ్రీవాణి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సూర్యాపేట, పారా లీగల్ వాలంటీర్ ఒగ్గు సోమన్న ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేసి బాలల హక్కులు అనే అంశంపై రాజ్యాంగం ద్వారా లభించిన బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన అన్ని అంశాలపై సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీని ప్రారంభించారని తెలిపారు. నేడు విద్యార్థులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిలో లైంగిక, మానసిక సమస్యలు ముఖ్యమైనవని వీటికి సంబంధించిన ఏ సమస్యలనైనా విద్యార్థులు ఈ అథారిటీ కి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి నేరుగా తెలియజేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల మధుసుధన్ రెడ్డి, కార్యదర్శి ఉప్పు మల్లయ్య, కోర్టు కార్యదర్శి కీత పద్మ, ఎంఈవో రవి, ఏవో అనిల్ కుమార్, పారలీగల్ వాలంటీర్లు వగ్గు సోమన్న, ప్రవీణ్, అంజయ్య, నాగయ్య, ధర్మారెడ్డి, మట్టయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ 11న దీక్ష

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటలో ఆదాని నెలకొల్పుతున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ ఈనెల 11న మండలంలోని సిరిపురం గ్రామంలోనీ చేనేత సహకార సంఘం ఆవరణలో చేనేత వృత్తిదారులు, పద్మశాలీలు నిరాహార దీక్ష నిర్వహిస్తున్నట్లు పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు అప్పం రామేశ్వరం, సిరిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్లా శ్రీనివాసు తెలిపారు. గురువారం మండలంలోని సిరిపురం గ్రామంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ ఊరికి కిలోమీటర్ దూరంలోనే ఉందని ఫ్యాక్టరీ గనుక ఏర్పడితే నేత వస్త్రాల నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పున్న వెంకటేశం, ప్రధాన కార్యదర్శి రాపోలు రమేష్, గౌరవ సలదారులు మిర్యాల భాస్కర్, పున్న వెంకటేశం, కార్యదర్శి అప్పం సత్యనారాయణ, కోశాధిపతి కొంగరి సుదర్శన్, కార్యవర్గ సభ్యులు గంజి రామకృష్ణ, కొంగర సత్యనారాయణ, రాపోలు సత్యనారాయణ, అయిటిపాముల రంగయ్య తదితరులున్నారు.

వీబీకే విధానాలను నిరసిస్తూ మహిళలు ధర్నా

నవతెలంగాణ-మునగాల

పొదుపు సంఘం మహిళల పట్ల మునగాల విబికే అనుసరిస్తున్న వైఖరి ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మునగాల గ్రామానికి చెం దిన సాయిబాబా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ విబికే తమకు బ్యాంకు నుండి కొత్తగా రుణాలు రాకుండా వేధిస్తున్నారని ఆరోపించారు. మా సంఘానికి సంబంధించిన రికార్డు లు తన దగ్గరే ఉంచుకొని తాము నెలనెలా కట్టిన డబ్బుల వివరాల ను రికార్డులో నమోదు చేయకుం డా రసీదులు ఇవ్వకుండా వేధిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వసూళ్లకు పాల్పడుతూ అ క్రమాలకు తెరలేపుతుందని ఆరో పోషించారు, డబ్బులు కమిషన్ రూపంలో ఇచ్చిన వారికే రుణాలు మంజూరు చేయిస్తూ లంచం ఇ వ్వని వారికి రుణాలు మంజూరు చేయటం లేదని తెలిపారు.విబికే సామ్రాజ్యం ఆగడాల పైన బహి రంగ విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి మునగాల విబికే పై బహిరంగ విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అబ్బయ్యను పరామర్శించిన రమేశ్

నవతెలంగాణ-మద్దిరాల

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్‌పాక అబ్బయ్య తల్లి పగిండ్ల ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల సేవా దళ్ అధ్యక్షుడు వల్లపు రమేశ్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఆదేశాల మేరకు, ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటానన్నారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు క్వింటన్నర బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చా లక్ష్మయ్య గ్రామ ఉపాధ్యక్షుడు మందుల వెంకన్న, భూతం చలం ,వల్లపు అవిలయ్య,గజ్జియాకయ్య, భూతంలింగయ్య, మూరగుండ్ల వీరయ్య పాక లింగయ్య, వర్రె లింగయ్య, పాక రవి, మల్యాల భరత్, బత్తుల ఏసోబు,రాంపాక వెంకన్నరాంపాక పురుషోత్తం, రాంపాక రవి పాల్గొన్నారు.

డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల సర్వసభ్య సమావేశంలో మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఆర్. లింగయ్య హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం జరిగే పోరాటాల్లో డీటీఎఫ్ ఉపాధ్యాయులు ముందుడాలని అన్నారు. మండల అధ్యక్షులుగా బి.వెంకన్న, ప్రధాన కార్యదర్శి గా ఆర్. సుధాకర్‌లను ఎన్నుకున్నారు.. మండల కమిటీ సభ్యులుగా డీ.శ్రీనివాస్, పి.బసవనాగేందర్, కవితా గ్రేస్,బి.రవీందర్,కే.శంకర్, ఎం.వెంకటమ్మ,డీ. నాగు నాయక్, సి హెచ్ శ్రీశైలం, ఎన్.వెంకన్న,వి. నాగార్జున ఎన్నికయ్యారు .జిల్లా కౌన్సిలర్స్ గా కే. యోగానంద్,కే. వేణు, పి.వెంకటేశ్వర్లు,వి. శ్రవణ్ కుమార్‌లను ఎన్నుకున్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు అబ్జర్వర్‌గా షేక్ ఉస్మాన్

నవతెలంగాణ-చింతలపాలెం

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు అబ్జర్వర్ గా షేక్ ఉస్మాన్ ఎంపికయ్యారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ అండర్ 14 బాలబాలికల టోర్నమెంట్ కు అబ్జర్వర్ గా చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులుగా పనిచేస్తూ, వీరు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నిర్వహించే వివిధ క్రీడా పోటీలలో భాగస్వాములై ఎంతో మంది విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడంలో నిరంతరంగా కృషి చేస్తూ అనతి కాలంలోనే వివిధ క్రీడాలల్లో క్రీడాకారులను తయారు చేసి, వారు ఉన్నత శిఖరాలను చేరుకునే విధంగా చక్కటి క్రీడా శిక్షణ ఇస్తూన్న వారికి ఈ గౌరవం దక్కటం చాలా సంతోషకరమని, అంతేకాదు వీరు జిల్లా స్థాయిలో ఉత్తమ వ్యాయామ విద్య ఉపాధ్యాయ అవార్డు కూడా తీసుకోవడం వీరు చేసిన కృషికి నిదర్శనం అని చెప్పవచ్చు. చింతలపాలెం పాఠశాలకు వచ్చిన కొన్ని రోజుల్లోనే 25 మందిని రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు నిర్మల్ జిల్లాకు తీసుకెళ్లడం, అక్కడ మన వాళ్ళు మంచిగా ఆడినందుకు ఇద్దర్నీ జాతీయస్థాయి క్రీడ పోటీలకు ఎంపిక చేయడంలో ముఖ్యపాత్ర వహించారు. వీరు నిత్యం విద్యార్థులతో ఉంటూ వారికి కావలసిన క్రీడా శిక్షణ ఇస్తూనే వారు జీవితంలో ఎలా ఎదగాలో, ఎలా ఓదగాలి అనే విషయాల పైన మోటివేషన్ చేస్తూ ఉంటారన్నారు. ఒక క్రీడాకారుడిగా, ఒక శిక్షకుడిగా, ఒక మోటివేటర్ గా, ఒక స్నేహితుడిగా వారితో మమేకమై, వారికి కావాల్సిన అవసరాలను కూడా తీరుస్తూ ముందుకు వెళుతున్నారు. మారుమూల ప్రాంతం నుండి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు అబ్జర్వర్ గా వెళుతున్న ఉస్మాన్ షేక్ గారికి పాఠశాల ఉపాద్యాయులు డి. నారాయణ రావు, బి.శ్రీనివాసాచారి, పి.శీను, యస్.సురేష్, కే.ఫాతిమా, జ్యోతి, డి.నిర్మల కుమారి, కే.పద్మావతి, వై. సురేష్, ఎండి షాహీన్ బేగం, సరిత, విజయ, సిఆర్పి నాగయ్య, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతు సంక్షేమ కమిషన్ చైర్మెన్, సభ్యులను విందు భోజనానికి ఆహ్వానించిన పీసీసీ అధ్యక్షుడు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మెన్, సభ్యులను పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గురువారం హైదరాబాద్ లో విందు భోజనానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ కమిషన్ కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి తో పాటు ఏడుగురు కమిషన్ సభ్యులు, డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, న్యాయవాది సునీల్ కుమార్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గడుగు గంగాధర్, కేవీ నర్సింహారెడ్డి, మారికంటి భవానీ లు పాల్గొన్నారు. ఈ విందు భోజనం సందర్భంగా రైతుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలు, వారి సమస్యలపై చర్చ జరిగింది. రైతుల బాగోగులు, సమస్యల పరిష్కారం, శ్రేయస్సు కోసం కమిషన్ తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశం దృష్టి సారించింది.